11-11-65

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 | (0016) | సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 294 ** హైద్రాబాద్, గురువారం, 11-11-1965 ** 6 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిచారీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

జపాన్‌లో అణుశక్తినుండి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

టోకియో, నవం 10: జపాన్‌లో తొలిమారుగా అణు రియాక్టర్‌నుండి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి నేటినుండి ప్రారంభమైనది. ఇబారకీ ప్రిఫెక్చర్‌లోని టోకాయ్‌మురాప్లాంటునుండి నేడు ప్రారంభించబడిన విద్యుత్ ఉత్పాదన డిసెంబర్‌లో పూర్తి స్థాయిని అందుకొని వాణిజ్య ప్రాతిపదికపై సరఫరా చేయబడుతుంది.

ఈ అణురియాక్టర్ నిర్మాణము 42600 మిలియన్ (రు. 56కోట్లు)తో అయినది. దీని నిర్మాణానికి ఆయిదుసంవత్సరాలు పట్టింది.

హైదరాబాద్ నగరంలోని మహ్మదలి రైస్సులో ఇన్సు/ఎస్ ఎస్ ఆఫీసర్ల కోర్సు 15 వ బ్యాచ్ నుద్దేశించి పదవీ కమాండెంట్ డి ఐ ఎస్ ఎస్, మేజర్ జనరల్ ఎస్. ఎం. షాను ఈనెల 4వ తేదీన ప్రసంగించారు.

సింధు జలాల ఒప్పందం పాటింపునకు లోకసభ ఆమోదం

సింధు నదీజలాల ఒప్పందం

పాకిస్తాన్ ఉల్లంఘించ లేదు కనుక మనం కట్టుబడివుంటామని రాజ్యసభలో శ్రీ కె. ఎల్. రావు వివరణ

న్యూఢిల్లీ, నవం 10

సింధు జలాల ఒప్పందానికి కట్టుబడి వుండాలన్న భారత ప్రభుత్వవిధానాన్ని రాజ్యసభలో పలువురు సభ్యులు విమర్శించారు.

విమర్శలకు సమాధానం చెబుతూ సాగునీరు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కె. ఎల్. రావు పాకిస్తాన్ ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించ లేదనీ, మనం కెల్లించిన సొమ్మును ఆ దేశం దుర్వినియోగం చేసినట్లు సూచనలుగాని లేవని అన్నారు.

మనం సొమ్ము చెల్లించటం ప్రారంభించిన తర్వాతనాక అంతకు ముందే ఇదాగిల్ కాలువ నిర్మించబడినదని శ్రీ రావు చెప్పారు.

ఇదాగిల్ కాలువ పొడవునా బంకరులు, పిల్ బాక్సులు నిర్మించటానికి ఈ సొమ్మును పాకిస్తాన్ వినియోగించిన సంగతి ప్రభుత్వానికి తెలియదని అన్నారు.

ఈ ఒప్పందంలో ఉభయదేశాల ప్రభుత్వాలే కాక, ప్రపంచ బ్యాంకుకూడా భాగస్వామి యేనని వీరు చెప్పారు.

భారత ప్రభుత్వం చెల్లించ వలసిన సొమ్మును ప్రపంచబ్యాంకు మాత్రమే చెల్లించాలి గాని, పాకిస్తాన్‌కు మాత్రం కాదని శ్రీ రావు వివరించారు.

మనం చెల్లించ వలసిన మొత్తము సొమ్ము 88 కోట్ల రూపాయలనీ, ఇందులో ఇప్పటికే 60 కోట్ల రూపాయలు చెల్లించామని అన్నారు.

సింధూనదీ జెల్లా అభివృద్ధి కార్యక్రమం ప్రపంచ బ్యాంకు ఆధ్వర్యాన జరుగుతుంది. మనం చెల్లించే సొమ్ము ఇందుకే వినియోగించ బడుతున్నదీ లేదనీ ప్రపంచ బ్యాంకు పరిశీలిస్తూ ఉంటుంది. అందుచేత ఒప్పందం అమలులో ప్రపంచ బ్యాంకు కార్యకలాపాలు చాలా పెద్దదని వీరన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కాఫీతోటల పెంపకం

నూతన పరిశ్రమల శాఖ పరిధిలో విస్తరణ

హైదరాబాద్, నవం 10

తూర్పుగోదావరి విశాఖపట్టణము జిల్లాలలోని పశ్చిమ ప్రాంతాలలో ప్రస్తుతం వేయి ఎకరాలలో కాఫీ పండించబడుతున్నది. నూర్గల్ ప్రదేశాలలో కాఫీ సేద్యం మరో ఐదువందల ఎకరాలకు విస్తరింపబడుతుంది.

ప్రయివేటువిభాగంలో కాఫీతోటల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కాఫీతోటలకై కేంద్ర వాణిజ్యమంత్రాంగము మరియు కాఫీబోర్డునుండి ఆర్థిక సహాయాన్ని సంపాదించేందుకు రాష్ట్రప్రభుత్వం కృషి చేయగలదని ఆర్థిక మంత్రి డాక్టరు ఎం. చెన్నారెడ్డి తెలిపారు.

వరంగల్ జిల్లాలో వర్షాలు లేక కాటక పరిస్థితి

ప్రభుత్వం సహాయతా చర్యల ప్రారంభించాలని విజ్ఞప్తి

హైదరాబాద్ నవం 10

ఈతడవ వర్షాలు కురవక పోవడం వలన వరంగల్ జిల్లా ప్రజలకు ముఖ్యముగా వ్యవసాయదారులకు పర్యవసించిన ఇబ్బందులు తొలగించడానికై ప్రభుత్వము సత్వరమే సహాయతా చర్యల ప్రారంభించాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ వి. వెంకటరెడ్డి నేడు కోరారు. వీరు ఒక పత్రికా ప్రకటనలో ఈదిగువ సూచనల చేశారు:

1- తెచ్చి విధించే పంటలపై సెస్ రెమిషన్ ను ఇవ్వాలి. 2- రోడ్లు చెరువుల మరమ్మతులవంటి పనులచూపి వ్యవసాయ కార్మికుల ఉపాధికి కల్పించాలి. 3- తక్కావి ఇతాయాల వసూళ్ళను ఆపాలి. 4- అసంపూర్తిగా ఉన్న వ్యవసాయపు పనుల త్వరగా పూర్తి చేయించాలి. 5- ప్రాంతాలలో తెచ్చు లోతట్టు భూముల సేద్యానికి రైతులకు అనుమతి ఇవ్వాలి; 6- సమీపములోని అడవులలో పశువుల మేసేందుకు అనుమతి ఇవ్వాలి; 7- వివిధసహాయతా పనుల ప్రారంభించడానికి జిల్లా కలెక్టర్ వద్ద తగినంత నిధులను ఉంచాలి.

వీరు తమ ప్రకటనలో ఈ వివరాల తెలిపారు.

వరంగల్ జిల్లాలో జూలై, సెప్టెంబరు నెలలలో రెండువర్షాలుమాత్రమే కురువడం వలన ఇక్కడి పంటలన్నీ దెబ్బతిన్నాయి. రాని మరియు తొన్న పంటలు పూర్తిగా ఎండిపోయినవి. తొద్దిపాటి నీటి వనరులున్న భూములు మరియు దెద్దులోతట్టులో వేసినపంటలు గూడా కుమ్మించి పోయినవి. పశువులకు మేత దొరకడంలేదు. ఎప్పటికీ నీరు పుష్కలముగాఉండే వారిశాత్మకమగు పాఖాల దెద్దులో గూడ నీరు తరిగిపోతున్నది. దీనికింద పంటలు దెబ్బతింటున్నాయి. దెద్దులు కుంటలలో నీరులేదు.

జపానుకు సహాయం రెండు నెలలలో పునః ప్రారంభం

ఆర్థికమంత్రిత్వశాఖ ఉన్నతోద్యోగి వెల్లడి

టోక్యో, నవంబరు 10

యుద్ధసన్నద్ధం ప్రకారము, రెండు నెలలు నిండకపూర్వమే జపాను పరుకులను పంపటం ప్రారంభిస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

జపాను ఏ దేశాన్నీ బలవరచదలచ లేదు. కనుక భారత - పాకిస్తాన్ యుద్ధ కాలములో రెండు దేశాలకూ సరుకులను పంపటంలో కొంత జాప్యం చేసింది. కాల్పుల విరమణ అమలులోనికి వచ్చిన తర్వాత, పక్షులు పంపటం కొనసాగించమని ఢిల్లీలోని జపాను రాయబారి తమ ప్రభుత్వానికి జాబు వ్రాశారని ఈ అధికారి చెప్పారు. మనకూ, పాకిస్తానుకూకూడా జపాను సరుకులు పంపటం ప్రారంభిస్తుందని వీరన్నారు.

సరుకులపంపేవిషయములోజపాను భారత సహాయక క్లబ్ కారి సూచనల ప్రకారం పనిచేస్తుంది.

యుద్ధకాలములో రెండుదేశాలకూ సరుకులు పంపినందువల్ల జపాను వాణిజ్యానికి భంగంలేదు. కాని యుద్ధపరిస్థితులలో పాకిస్తాన్‌కు సరుకులేరవేయటం కష్టం. మన ఓడరేవులు జపానుకు అందుబాటులో వున్నాయి. గనుక సరుకులు మనకు చేరటము సులభము. అందుచేత జపాను సరుకులసరఫరావల్ల పాకిస్తానుకంటే మనకే అధిక ప్రయోజనం వుంటుంది. ఈ మాత్రం చేయుటకాక జపాన్ మరినవరత్న దలచక, సరుకు రవాణాను ఆపివేయనని ఈ ఉద్యోగి వివరించారు.

షేక్ అబ్దుల్లాపై ప్రభుత్వ వ్యయం

లోకసభలో శ్రీ హాతి వివరణ

న్యూఢిల్లీ నవం 10

షేక్ అబ్దుల్లా నిర్బంధింపబడిన పృటినుండి అక్టోబరు వరకు అతనిపై ప్రభుత్వం రు. 23824 లు ఖర్చుపెట్టిందని నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో హోంవ్యవహారాలమంత్రి శ్రీ ఎల్. నాథి తెలిపారు.

షేక్ అబ్దుల్లాతో పాటు నిర్బంధింపబడిన మిర్జా అఫ్జల్ బేగ్‌పై 9-6-1965 నుండి 21-7-1965వరకు మరియు షేక్ అబ్దుల్లా కుటుంబ సభ్యులపై 16-7-1965 నుండి 29-9-1965 వరకు అయిన ఖర్చు గూడా పై మొత్తంలో చేరి ఉన్నది. షేక్ అబ్దుల్లాకుటుంబానికై మెయింటినెన్స్ అలవెన్సు నెలకు ఇవ్వబడటం లేదు.

ప్రభుత్వ నిర్ణయానికి దారితీసిన కారణాలు: శ్రీ శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 10

పాకిస్తాన్ భారతదేశంపై దురాక్రమణ జరిపినప్పటికి సింధు నదీజలాల ఒప్పందాన్ని గౌరవించడానికే ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఒప్పందంపై లోకసభలో జరిగిన చర్చలో ప్రధాని శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి తుది నిముషంలో లోక్యం కలిగించుకొని ఈ ఒప్పందంకింద భారతదేశం ఇచ్చే ధనాన్ని పాకిస్తాన్ యుద్ధకృషిపై దుర్వినియోగం చేయలేదని పెక్కు హామీలు ఇవ్వబడినవని తెలిపారు.

ఈ ఒప్పందంకింద ప్రపంచ బ్యాంకుకు భారత ప్రభుత్వము ఆరవ వార్షిక బాటాగా రు. 8 కోట్లను ఈ నెలలో ఇచ్చేముందు నిపుణులతో సంప్రదించినదని హామీలను దృష్టిలో ఉంచుకొని అన్ని అంశాలను పరిశీలించే ఇట్టి నిర్ణయానికి వచ్చిందని తెలిపారు.

ప్రభుత్వతీర్మాను సమర్థించమని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు చేసిన ప్రతిపాదనపై లోకసభ ఎట్టినిర్ణయాన్ని తీసుకొనకుండా వాయిదా వేయలోకుండగా ముఖ్యమంత్రి అత్యవసర సమావేశంలో పాల్గొంటున్న ప్రధాని ఆ సమావేశం ఇంకా ముగియకుండగనే లోకసభలోకి వచ్చి పాకిస్తాన్‌కు సింధు నదీజలాల పదలడం రు. 8కోట్లు చెల్లింపును సమర్థిస్తూ హిందీలో సంక్షిప్తంగా ప్రసంగించారు. సభను ప్రభుత్వ చర్యను సమర్థించవలసినదిగా కోరారు.

సింధు నదీజలాల ఒప్పందం ఇప్పటిది కాదు, పార్లమెంటు ఉభయ సభలు దీనిని ఏనాడో ఆమోదించాయి. దీనిని ప్రభుత్వం గౌరవించడము ధర్మం అని అన్నారు ప్రధాని. ఇప్పుడు ఈ ఒప్పందం యోగ్యతా యోగ్యతలను చర్చించడం సరికాదని ప్రపంచబ్యాంకు ఈ ఒప్పందాన్ని అమలు జరుపుతున్న దేశాని పాకిస్తాన్ కాదని అన్నారు.

ఈ ఒప్పందంపై జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు ఈ ఒప్పందాన్ని అమలులో ఉంచడానికి దీనిని అనుసరించి పాకిస్తాన్‌కు కాలువల నిర్మాణానికి డబ్బు చెల్లించడానికి భారత ప్రభుత్వం నిర్ణయించవలసిన పచ్చిన రాజకీయ కారణాలను ప్రధానిగాని లేక విదేశ వ్యవహారాలమంత్రి గాని వివరించాలని కోరారు. ఈ అంశంపైనే పి. ఎస్. పి. సభ్యుడు నాథ్ పాయ్ మరికొందరు సభ్యులు వాకౌట్ జరిపారు. ప్రధాని సభలోకి రాగానే వీరూ వచ్చారు.

ప్రధాని మాట్లాడినతర్వాత సభ డాక్టర్ రావు తీర్మానాన్ని ఆమోదించింది. దీనికి ప్రతిగా ప్రభుత్వ చర్యను నిరసిస్తూ ప్రవేశపెట్టిన ఐదు తీర్మానాలు తోసివేయబడినవి. ప్రభుత్వము ఏ కారణాలవల్ల ఇట్టినిర్ణయానికి వచ్చిందో ప్రధాని శాస్త్రి ముక్తసరిగా వివరించారు.

భారతదేశం స్వయం ఆధారితము కాలేదని, తన అభివృద్ధి ప్రణాళికలకు ప్రపంచబ్యాంకుపై ఆధారపడుకున్నదని, ఈ బ్యాంకు నుండి ఆర్థిక సహాయాన్ని పొందే కేంద్రాలు ఆదేబ్యాంకు ఎలా వినియోగిస్తున్నదీ, ప్రపంచ బ్యాంకు ఎలా పర్యవేక్షిస్తున్నదీ మనం ఎరుగుదుమని, అదీ కాక భారతదేశం తనకు నీళ్లువదలడం లేదనే అపవాదును కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్ ఉపయోగించు కొనేలా చేయడం గూడా మన అభిమతంకాదని. మనం ఈఒప్పందముకింద చెల్లించాల్సిన డబ్బుచెల్లించకపోతే అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు భిన్నం కావచ్చునని భారతదేశం తాను చేసుకున్న ఒప్పందాలను సక్రమంగా పాటిస్తుందనేమంచి పేరుకు మచ్చ రావడం గూడా మనం సహింపమని ప్రధాని వివరించారు.

పాకిస్తాన్ జరిపిన దురాక్రమణకు మనం తగురీతిగా బుద్ధిచెప్పాలనీ సంకల్పిస్తే చాలుచెప్పగలం. అలాంటప్పుడు జాతీయ చెల్లింపు సమస్యకు, దురాక్రమణకు ముడిపెట్టడం గూడా అంతశ్యాయం కాదు అని ప్రధాని అన్నారు.

ఇండొనీషియా కమ్యూనిస్టు పార్టీని రద్దుచేసేందుకు సుకర్నో జంకు

సింగాపూర్, నవం 10

ఇండొనీషియా కమ్యూనిస్టుపార్టీని రద్దుచేయవలసిందని కోరుతున్న ప్రజల డిమాండును తాను పరిశీలిస్తున్నానని నేడు మంత్రివర్గసమావేశములో ప్రెసిడెంట్ సుకర్నో వెల్లడించినట్లు జకార్తా రేడియో ప్రకటించింది.

అయితా 'నాసోకమ్' అనే మూడు పార్టీల సహజీవనాన్ని (జాతీయపార్టీ మత ప్రధానమైనపార్టీ - కమ్యూనిస్టు పార్టీ) తానుపాటించాలని కాంక్షిస్తున్నానని సుకర్నో తన కోరికను వెలిబుచ్చాడు.

నేడు జాతీయ భవనంలో జరిగిన "వీరుల దినోత్సవ" సందర్భములో మంత్రివర్గ సమావేశంలో సుకర్నో ప్రసంగించాడు. సెప్టెంబరు 30నవచ్చిన తిరుగుబాటు జాతిని చిన్నాభిన్నం చేసిందనీ, ఇకముందు పరిస్థితి విషమించకుండా చూసుకోవాలని ప్రెసిడెంట్ సుకర్నో హెచ్చరించాడు.

పాక్ ఘోషిస్తున్న 'పవిత్ర యుద్ధం' పచ్చి బూటకం

భారతీయ సంస్కృతిలో భాగంగాఉన్న పాకిస్తాన్ ఇప్పుడు ద్వేషాన్ని రెచ్చగొడ్తున్నదని శ్రీ సయూదీన్ విమర్శ

న్యూఢిల్లీ, నవం 10

భారతపై జరిపిన దురాక్రమణ "పవిత్రమయిన యుద్ధ"మని పాకిస్తాన్ పాలకులు ఘోషించడం తప్పు ఒక భారతీయుడిగా, ఒకహిందూయునిగా చెప్పలేనంత బాధను కలిగించిందని నేడు ప్రఖ్యాతవిద్యావేత్త శ్రీ కె.ఎ. సయూదీన్ ఆవేదనను తెలిపుచ్చారు.

జామియా మిల్లియా ఇస్లామియా గ్రామీణ విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసాన్ని ఇస్తూ 'యుద్ధమనేది పవిత్రమయ్యేటి కాలేదు'ని ఖండించారు.

పవిత్ర ఇస్లాం పేరుతో భారతదేశం భారతీయులపట్ల ద్వేషానలాన్ని రెచ్చగొడుతున్న పాకిస్తాన్ పాలకులు పాక్ ప్రజలకు స్వర్గాన్ని చూపెడుతామని తన దురాక్రమణలో వారిని బలిచేస్తున్నదని శ్రీ సయూదీన్ చెప్పారు.

పాకిస్తాన్ భారతీయ సంస్కృతినే భగ్నంచేయాలని చూస్తున్నది. భారతీయ సంస్కృతి హిందూ, ముస్లిమ్, సిక్కు, క్రైస్తవులు ఇంకా ఇతరుల ఉమ్మడి వారసత్వం. పాకిస్తాన్ కూడా దానిని సంవత్సరాల క్రితం ఈవారసత్వములో ఒకభాగంగాఉండి జీవించిందనే అంశాన్ని విస్మరిస్తున్నదని శ్రీ సయూదీన్ విమర్శించారు.....

న్యూఢిల్లీ, నవం 10

ఇంతవరకూ లోకసభ చెల్లింపుపట్టికింద కాని, ప్రభుత్వరంగసంస్థలకు కాని, ప్రభుత్వరంగసంస్థలకు వాణిజ్యపరమైన లోకసభలో కనిపించిన కాల్పు శాతమయినా లోకసభగా చెల్లించేట్లు చూడుమని శాస్త్రీయ మంత్రిత్వ శాఖ చేసిన సూచనను కేంద్ర ప్రభుత్వము అంగీకరించినట్లు తెలుస్తున్నది. చెల్లించే లోకసభ సభ్యులకు నిర్ణయం మాత్రం ఇంకా జరుగలేదు.

విద్యాలయాలకు పారరక్షణా పథకాలు

రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్ర విద్యామంత్రి సూచన

న్యూఢిల్లీ, నవం 10

విద్యాలయాలలో పారరక్షణా తరగతులను ప్రారంభించాలని విద్యామంత్రి శ్రీ చాగ్లా సూచించారు.

విజయవాడ వారల ప్రసారాలకు పుస్తకాలు పన్నుపడ్డని ప్రచారం చేయటకూ విద్యాలయాలు కేంద్రాలు కావాలని కూడా వీరు సూచించారు. రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రచారిన జాబులో విద్యామంత్రి ఈ విషయాలను వివరించారు.

అత్యవసర పరిస్థితులలో ప్రజలు క్రమశిక్షణతో మెలుగునట్లు చేయుటకు ఇది అవసరమని విద్యామంత్రి లేఖలో వివరించారు.

వయస్సువచ్చిన విద్యార్థులకూ, ఉపాధ్యాయులకూ పారరక్షణలో శిక్షణనివ్వాలి. అత్యవసర పరిస్థితులలో వారితో ఉపయోగపడవలసినదని వీరు అన్నారు.

విద్యాలయాలలో అమలుపరచుటకు తగిన పారరక్షణ పథకాలు ప్రభుత్వం రు. 23824 లు ఖర్చుపెట్టిందని నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో హోంవ్యవహారాలమంత్రి శ్రీ ఎల్. నాథి తెలిపారు.

షేక్ అబ్దుల్లాతో పాటు నిర్బంధింపబడిన మిర్జా అఫ్జల్ బేగ్‌పై 9-6-1965 నుండి 21-7-1965వరకు మరియు షేక్ అబ్దుల్లా కుటుంబ సభ్యులపై 16-7-1965 నుండి 29-9-1965 వరకు అయిన ఖర్చు గూడా పై మొత్తంలో చేరి ఉన్నది. షేక్ అబ్దుల్లాకుటుంబానికై మెయింటినెన్స్ అలవెన్సు నెలకు ఇవ్వబడటం లేదు.

వరంగల్ ఇంజనీరింగ్ కాలేజీలో నవంబర్ సెషన్

హైదరాబాద్, నవం 10

చివరి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు మాత్రమే నవంబర్-సెప్టెంబర్ సెషన్‌ను ప్రారంభించాలని వరంగల్‌లోని ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలకు అనుమతి ఇచ్చారు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ బ్రాంచీల్లో చదువుతున్న వారికే ఇది వర్తిస్తుంది.

X---

రేపు మా 12-30కు మహత్తరమైన విడుదల

శ్రావ్యమైన సంగీతం, మనోహరమైన నృత్యములు, అసమానమైన హాస్యంతో నిండిన మహత్తర గాథాచిత్రం

శ్రీ పిక్చర్స్:

"సహేలీ"

తా॥ ప్రదీప్‌కుమార్, కల్పన, విజయశాంతి, రాజేంద్రనాథ్, సులోచనాఛటర్జీ, జాబ్లు, జానీవిస్కీ, పాల్‌సన్, టుంటున్.

దర్శకత్వం: అర్జున్ హింగోరాని

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనందజీ

రాయల్ హైదరాబాద్ | మనోహర్ సికింద్రాబాద్

రేపు మ॥, ఆదివారం 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

— ఎగజిక్ పిక్చర్స్ రిలీజ్

దివాన్ దేవిడి వద్ద

14-11-65 ఆదివారం ఉ॥ 10-0 గం॥

వేలం అమ్మకం

విస్తృతియబడిన ఒక బంగ్లా యొక్క పెద్ద పైజా రంగూన్ టేక్‌వుడ్ దూంములు వాసములు, తలుపులు, కిటికీలు, గర్డర్స్, కరుగేటెడ్ షీట్స్ మరియు ఇతర నిర్మాణపు వస్తువులు, ఫర్నిచర్, కాకరీ డ్యూరీలు, పైకప్పు గృహోపయోగకర మైన వస్తువులు గలవు.

నవంబర్ 18 శనివారం తనిఖీ.

కె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

దివాన్ దేవిడి, హైదరాబాద్-(ఆం. ప్ర)

ఫోన్: 44111.

రాయల్ మనోహర్

హైదరాబాద్ | సికింద్రాబాద్

సెప్టెంబరు - అక్టోబరు 1965 లో జరిగిన సంవత్సరం పరీక్షలకు హాజరైన వారికి ఈ నవంబరు సెషన్‌లో ప్రవేశం ఉంటుంది. ఈ సెషన్ నుండి తమ ఫైనల్ ఇయర్ పరీక్షలకు చదువరులకు కన్నా ఇంజనీరింగ్ విద్యార్థులు వరంగల్ రీజనల్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్‌కు దరఖాస్తు పెట్టుకోవచ్చును.

బ్రిటన్‌లో ఇద్దరు భారతీయ కార్మిక నాయకులకు శిక్షణ

లీడ్స్, నవంబరు 10

బ్రిటిష్ కార్మిక శాఖ యార్క్‌షైర్‌లో ఏర్పాటు చేసిన అయిదు వారాల శిక్షణలో ఇద్దరు భారతీయ కార్మిక నాయకులు శ్రీ శారదా గుప్త, జగదీశ్ వ్యాస్ పాల్గొంటున్నారు.

బ్రిటన్‌లో పారిశ్రామిక సంబంధాలను శ్రీ గుప్తా ఇట్లా వివరించినారు: యజమానులూ పనివారూ పరస్పర సద్భావముతో వ్యవహరించుతున్న ఈ దేశములో పారిశ్రామిక సంబంధాలు మెచ్చదగినవిగా ఉన్నవి. పారిశ్రామిక సంబంధాలలో ప్రభుత్వ జోక్యం లేదు.

ఇప్పటి శిక్షణలో ప్రయోజనకరమైన అంశాలను నేర్చుకొని వెళగలనని కొంటున్నాను. నవ కార్మికులయిన కార్మికోద్యమ కార్యకర్తలుగా పనివారిని తయారు చేసే పద్ధతులను మేము పరిశీలిస్తున్నాము. మా దేశానికి తిరిగి వెళ్ళిన తరువాత వారాంతములలోనూ వేసవి పాఠశాలల్లోనూ ఇట్టి శిక్షణ ఇప్పించవలసినదిగా సూచిస్తాను.

ఈనెల నుండి ఐదవ వంతు విద్యుత్ సరఫరాలోపం

తుంగభద్రా, మచ్‌ఖండ్ రిజర్వాయర్లలో నీరు తగ్గిన ఫలితమని ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు నవంబరు 10

ఈనెల నుండి రాష్ట్రంలో సప్లయి చేస్తున్న విద్యుత్తులో నూరింట ఇరవై వంతులు తగ్గించబడుతుందన్నారు. మచ్‌ఖండ్, తుంగభద్రా రిజర్వాయర్లలో నీరు తగ్గిపోవటంచేత సప్లయి మీద పరిమితి విధింపుతప్పదని ముఖ్యమంత్రి పత్రికలవారికి చెప్పారు.

ఈ కోతవల్ల సినిమా థియేటర్లకు కొంతఇబ్బంది కలుగవచ్చునే, నియోన్ ప్రకటనలు పూర్తిగా తొలగించబడవలసివస్తుందని చెప్పారు. ఇండ్లకు సప్లయి అయ్యే విద్యుత్ పరిమాణము కూడా తగ్గించబడుతుందని కూడా చెప్పారు.

మధ్యప్రదేశ్‌లో బియ్యం, జొన్నల ఉత్పత్తి

ఈసారి తగ్గే సూచన

భోపాల్, నవంబర్ 10

మధ్యప్రదేశ్‌లో సాధారణముగా ప్రతి యేడు 85 లక్షల టన్నుల బియ్యము ఉత్పత్తి అయ్యేది ఈసారి 21 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి కావచ్చునని మధ్యప్రదేశ్ హోమ్ మంత్రి గౌతమ్ శర్మ తెలిపారు.

కాము కేంద్రానికి రాష్ట్ర ఆహార స్థితిని తెలిపామని కేంద్రము సహాయం చేస్తామని వాగ్దానము చేసిందని శ్రీ శర్మ అన్నారు.

ఈసారి జొన్నల ఉత్పత్తి గూడా మధ్యప్రదేశ్‌లో తగ్గేలా ఉన్నదని గత సంవత్సరము 17 లక్షల టన్నులు జొన్నలు పండాయని తెలిపారు వీరు.

×—

ఇద్దరు రైల్వే గేట్ మెన్‌కు జైలు శిక్ష

హైదరాబాద్, నవంబరు 9

రైల్వేల గౌరవ స్పెషల్ మెజిస్ట్రేటు డా॥ కె. భాస్కరరావు సనత్‌నగర్ రైల్వేగేటు మెన్ బాహిద్ ఖాన్ మేక్‌రావల్‌కు దొంగతనము నేరానికి చెరి మూడు నెలల కఠిన శిక్ష విధించారు. సనత్‌నగర్ రైల్వేస్టేషనులోగల గూడ్సు షెడ్డునుండి 5 బస్తాల గోధుమను దొంగిలించారు.

....—

భువనేశ్వరు దేవాలయంలో భక్తుని ఆత్మహత్య

భువనేశ్వర్, నవం 10

మొన్న ఇచ్చట కార్తికపౌర్ణమి రోజున అక్కడి లింగరాజు దేవాలయములో ఒకరు ఆత్మహత్య చేసుకున్నందువల్ల చేలాది భక్తులకు వాల్లుగంటలపాటు దేవుని దర్శనానికి అవరోధం కల్గింది. దేవాలయాన్ని పునః ప్రోక్షణ చేసి పవిత్రం చేయబడినతర్వాత భక్తులు భగవత్‌దర్శనానికి లోనికి వదలబడినారు.

40 సంవత్సరాలవ్యక్తి ఒకరు గత శనివారంరోజుల నుండి ఈ దేవాలయములోని రథంపూజలో నిమగ్నమై ఉండెనని అతను విన్న వేళవజాముప దేవాలయంలో ఒకమూల చనిపోయి పడి ఉన్నాడని అతనివద్ద తనకు భగవానుడుఅభిష్టాన్ని పూర్తి చేయనందున్న ఆత్మహత్య చేసుకుంటున్నట్లు ఒక చిట్టీ వ్రాసి పడిఉన్నదని తెలుపబడుతున్నది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాంద్ర విశ్వావసు సంవత్సర కార్తిక కృష్ణ విదియ
ఉ॥ 6-58 ఉపరి తదియ
తె 5-7 రోహిణి వ 2-18
ఉవ 6-33 మొ: 8-10 వరకు
పునః రాత్రి 7-37 మొ: 8-3 వరకు
(శాలివాహనశకము: 20-8-1887)
11-11-1965 గురువారము

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
11 నవంబరు 1965 గురువారం

రొడీషియా సమస్య

—o—

రొడీషియా ప్రధాన మంత్రి మిస్టర్ ఇయాన్ స్మిత్ సరికొత్తగా చేసిన ప్రకటనవల్ల రొడీషియా స్వాతంత్ర్య సమస్య మరింత క్లిష్టముగా తయారయినదని స్పష్టమగుచున్నది. రొడీషియా స్వాతంత్ర్య సమస్యను గూర్చి తిరిగి చర్చలు జరుపడానికి మాల్టాకు రావలసినదిగా బ్రిటిష్ ప్రధాన మంత్రి మిస్టర్ హెరాల్డు విల్సన్ ప్రతిపాదించినాడు; రొడీషియా రాజధాని సాలిస్‌బరీలో నాలుగు గంటలపాటు జరిగిన మంత్రివర్గ సమావేశము తరువాత ప్రతికా ప్రతినిధులతో మాట్లాడుచు తాను బ్రిటిషు ప్రధానితో చర్చలు జరుపడానికి కొరకు మాల్టా వెళ్ళెడి ఆలోచన లేదని రొడీషియా ప్రధాన మంత్రి మిస్టర్ ఇయాన్ స్మిత్ ప్రకటించినాడు. ఈ ప్రకటన, అంటే మాల్టా చర్చల ప్రతిపాదన నిరాకరణ, బ్రిటిషు ప్రధానికేగాక రొడీషియాకు నిజమైన స్వాతంత్ర్యము కోరుతున్న వారందరికి తీవ్రమైన ఆశాభంగము కలిగించగలదు.

అయితే రొడీషియా ప్రధాన మంత్రి మిస్టర్ ఇయాన్ స్మిత్ రోజుకొక తీరున మార్చుచున్న రంగులను, అతని మొండి వైఖరిని, అతని జాత్యహంకారాన్ని, అతని ప్రభుత్వము అనుసరించుచున్న నిర్బంధ విధానాలను గూర్చి తెలిసిన వారికి మాత్రము మాలా చర్చల నిరాకరణ ఎంత మాత్రము ఆశ్చర్యాన్ని కలిగించదు. ఈ రోజు రొడీషియాలో పరిస్కారము కావలసిన ప్రధానమైన సమస్య ఒక్కటే; సలభై లక్షల నల్లరంగు ఆఫ్రికనులు స్వాతంత్ర్యము పొంది అత్యధిక సంఖ్యాక వర్గపు పరిపాలనను కనసాగించడమా లేక 2 లక్షల 17 వేల సంఖ్యలో మాత్రమే ఉన్న తెల్లజాతివారు అత్యధిక సంఖ్యాకులైన ఆఫ్రికనుల మీద అల్పసంఖ్యాకవర్గపు పరిపాలనను, పెత్తనాన్ని కొనసాగించడమా? ఇదే అన్నిటికంటె ముఖ్యమైన సమస్య; యీ సమస్యను ప్రక్కచారి పట్టించడానికి ఇయాన్ స్మిత్ కుట్రలు పన్నుచున్నాడు.

అత్యధిక సంఖ్యాకులైన రొడీషియా ఆఫ్రికనుల మీద శాశ్వతముగా పెత్తనాన్ని నడుపవలెనను ఉద్దేశ్యముతో తెల్లజాతివారు, ఇయాన్ స్మిత్ నాయకత్వాన, ఏకపక్షముగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించడానికి గూడా సిద్ధమయినారు. రొడీషియా ప్రజల అభిప్రాయాలను సేకరించడానికొరకు ఉన్నత స్థాయిలో రాయల్ కమిషన్‌ను యేర్పాటు చేయవలెనని బ్రిటిషు ప్రధాని మిస్టర్ విల్సన్ చేసిన సూచనను మొట్టమొదట అంగీకరించి తరువాత అదే సూచనను మిస్టర్ ఇయాన్ స్మిత్ తిరస్కరించినాడు. రొడీషియాలో మిస్టర్ ఇయాన్ స్మిత్ నాయకత్వాన అల్పసంఖ్యాకులైన శ్వేతజాతీయులు జరుపుచున్న కుటిల ప్రయత్నాలను బ్రిటన్ గట్టిగా యెదుర్కొనవలెనని ఐక్యరాజ్య సమితి తీర్మానించినది; ఐక్యరాజ్య సమితి ద్వారా వెల్లడయిన పంచ ప్రాణాళి ప్రాయానికి అనుగుణముగా రొడీషియాలోని అత్యధిక సంఖ్యాక ఆఫ్రికన్ ప్రజలకు బ్రిటన్ న్యాయము కలిగించగలదని ఆశించుచున్నాము.

భారత సైనికుల వీరోచిత పోరాటం

చిత్రీకరించే ప్రత్యేక తపాలా బిళ్ళలు జనవరి 26 వ తేదీన జారీ

న్యూఢిల్లీ, నవంబర్ 10

ఇటీవల భారత పాకిస్తాన్ దేశాల మధ్య వచ్చిన సంఘర్షణలో భారత సైనికుల, సైనికాధికారుల వీరోచిత పోరాటాన్ని చిత్రీకరించే ప్రత్యేక తపాలా బిళ్ళలను 1966 జనవరి 26వ తేదీన విడుదల చెయ్యాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

ఈ విషయం ఈవేళ లోక్ సభలో శ్రీ యస్. యం. పొద్దార్, మరో అయిదుగురు పార్లమెంటు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ కమ్యూనికేషన్లశాఖ ఉపమంత్రి శ్రీ బి. భగవతి తెలియజేశారు.

ప్రభుత్వ భవనాలలోని ఖాళీ స్థలాలు

అధికోత్పత్తికై వినియోగం

న్యూఢిల్లీ, నవం 10

ఢిల్లీనగరంలోని మంత్రులు, ప్రధాన శాఖాధ్యక్షులూ, ఉన్నతోద్యోగుల ఇండ్లలోనున్న ఖాళీస్థలాలలో 25 ఎకరాల మేరకు దున్ని, పంటవేశారు.

అధికోత్పత్తికి ప్రతి అంగుళము మేరా వినియోగించాలన్న ప్రధాని శ్రీ శాస్త్రి నిర్ణయానుసరించి, ప్రభుత్వ భవనాలలోని ఖాళీ స్థలాన్ని గడ్డి మైదానాలలో కూరగాయలు, గోధుమలు పండిస్తున్నారు.

ఈ విషయంలో ప్రధాని చొరవతో వ్యవహరించారు, తమ ఇంటి లో కూరగాయల తోటను వేశారు.

పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా తమ నివాసంలో ఎకరం నేలనుదున్ని గోధుమ చల్లారు.

అస్సాం నాగాలాండు సరిహద్దు గ్రామాలపరిస్థితి

కోహిమా నవం 10

అస్సాం నాగాలాండ్ ముఖ్యమంత్రులు బి. పి. చాలిహా పి. శీలుఆవో నిన్న ఇచ్చట సమావేశమై అస్సాం నాగాలాండు సరిహద్దు గ్రామాల పరిస్థితిని చర్చించారు. ఈ సరిహద్దు గ్రామాల పరిస్థితిని అభివృద్ధి పరచుటకై రెండు రాష్ట్రాల శాసనసభ్యులు కలిసి పర్యటించాలని ఒక నిర్ణయం చేసుకొనబడినది



ఇబ్రాహింపట్నం బ్లాకు దళపతులు ఈవెల రీన అరిపిన కవాతును పంచాయత్‌రాజ్ మంత్రి డా॥ యస్. యన్. లక్ష్మీనరసయ్య తిలకించి గౌరవందనాన్ని స్వీకరించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ పథకాలు

భారతీయ సమాజములో కాలగతిని కొన్ని వర్గాలవారు ప్రగతి యాత్రలో వెనుకబడిపోయిన కారణము చేత, ఆవర్గంవారికి చేయూతనిచ్చి పరుగురి సరసన నిలబెట్టడానికి ఒక ప్రత్యేక కార్యక్రమం, అందులో ప్రత్యేకశాఖ అవసరం. భారత దేశంలో సాంఘిక సంక్షేమం అంటే షెడ్యూలు కులాలు, జాతులు, తదితర వెనుకబడిన కులాల సంక్షేమం అని. షెడ్యూలు కులాల వారు ఇతర కులాలకు దూరముగా బ్రతుకుతున్నారు. వీరు అస్పృశ్యులుగా పరిగణింపబడుతున్నారు సంక్షేమ రాజ్యంలో ప్రజల హెచ్చుతగ్గుల్ని తొలగించడం ప్రభుత్వం యొక్క విధి. వెనుకబడిన తరగతుల వారి యొక్క ముఖ్యంగా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తరగతుల వారియొక్క ఆర్థిక మానసిక సాంఘిక ప్రగతికి ప్రభుత్వము పాటుపడాలని మన భారత రాజ్యాంగములో స్పష్టీకరించబడింది.

ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్రరాష్ట్రం విడిపోయిన తర్వాత, ఆంధ్రప్రదేశ్ ఏర్పడకపూర్వము యీ ఆట్టడుగు ప్రజల సంక్షేమాన్ని హరిజన సంక్షేమశాఖ అన్న ప్రత్యేకశాఖ చూస్తుండేది. స్వాతంత్ర్యానికి పూర్వమే- అంటే 1946 నుండి కూడా తెలంగాణా ప్రాంతంలో సాంఘిక సేవాశాఖ యీపని నిర్వర్తిస్తుండేది.

తెలంగాణా ప్రాంతంలో గుర్తింపబడిన గిరిజన ప్రాంతాలకు-అంటే పరగల్లు, ఆదిలాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాలకు- ఈ సేవాకార్యక్రమము పరిమితమైఉండేది. 1962లో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటుచేయబడింది. షెడ్యూలు కులాలు, షెడ్యూలు జాతులు, ఆ ప్రకటిత జాతులసంక్షేమానికి సంబంధించిన పథకాలను అప్పుడు ఆవాటి హైదరాబాదు రాష్ట్రమంతటికి విస్తరింపజేయడం జరిగింది. 1965లో యీశాఖ పేరు "సాంఘిక సంక్షేమ శాఖగా" రూపాంతరంచెందింది.

షెడ్యూలు కులాలు, తదితర ఆర్థికంగా వెనుకబడిన కులాలకు సంబంధించి సంవత్సరము యీశాఖ కార్యక్రమాలు మూడు విధాలు. 1. విద్యకు సంబంధించినవి, 2 ఆర్థికప్రగతికి సంబంధించినవి, 3 ఆరోగ్యము, గృహ సౌకర్యము తదితర పథకాలకు సంబంధించినవి. ఈపథకాల క్రింద ఏటా ఈశాఖ రూ. 487 260 లక్షలు వెచ్చిస్తున్నాం.

షెడ్యూలు కులాలు

సాంఘికమైన మార్పునకు సంబంధించిన విషయాలను ప్రజలకు తెలియజెప్పి, వారిని యీ విషయమై జాగ్రత్తలు చేయవలసిన అవసరాన్ని గూర్చి ఇప్పుడు ప్రత్యేకముగా చెప్పనక్కర లేదు. దురదృష్టవంతులైన వర్గము వారికి రాష్ట్రము చేయగల గొప్ప సహాయము - హరిజనుల పిల్లలకు విద్యా సౌకర్యాలను కలిగించడమే. వీరికి వసతి సౌకర్యం, స్కాలర్ షిప్పులు పుస్తకాలు మొదలైనవాటి సౌకర్యాలను యీశాఖ కల్పిస్తున్నది.

ప్రభుత్వ వసతి గృహాలు

షెడ్యూలు కులాలు, షెడ్యూలు జాతులు, తదితర వెనుకబడిన కులాల వారికి ప్రభుత్వము కల్పిస్తున్న సౌకర్యాలలో ఒకటి - వారి విద్యార్థులకు వసతి గృహ సౌకర్యాలను కలిగించడము. ఈవసతి గృహాలను ప్రభుత్వమే నిర్వహిస్తున్నది. ప్రభుత్వమే ఆర్థిక సౌకర్యాన్ని కల్పిస్తున్నది. వీటిలో ముఖ్యముగా షెడ్యూలు కులాల విద్యార్థులకు అవైన ఆర్థికముగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు భోజన, వసతి సౌకర్యాలు కల్పించడము జరుగుతున్నది.

ఎలిమెంటరీ, సెకండరీ పాఠశాలలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయము రూ. 1200 కు మించనట్లయితే వారు యీ వసతి గృహాలలో చేరడానికి అర్హులు కళాశాలల్లో చదివే విద్యార్థుల విషయంలో వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 15 000 మించకూడదు. వసతి గృహానికి చుట్టుపట్ల మూడు మైళ్ళ దూరములో తల్లిదండ్రులు నివసిస్తున్నట్లయితే ఆవిద్యార్థులు హాస్టలులో చేరడానికి సాధారణముగా అర్హులు కారు. కొలికల విషయములో యీ దూరమర్హత వర్తించదు.

రాష్ట్రములో ఈవిధమైన ప్రభుత్వ వసతి గృహాలు 173 పనిచేస్తున్నాయి. ఇందులో 9,876 మంది ఉంటున్నారు. వీరి క్రింద రూ 24 53 లక్షలు వెచ్చించబడుతున్నవి.

సబ్సిడీ పొందే వసతి గృహాలు

పూర్తిగా తమ నిధులతో వసతి గృహాలను నిర్వహించడమేగాక ప్రభుత్వము కొన్ని ప్రయివేటు వసతిగృహాలకు కూడా సబ్సిడీ ఇస్తున్నది. ఈ విధమైన వసతి గృహాలలో లోడ్గింగు సౌకర్యాల నిమిత్తం ప్రతి విద్యార్థికి పది నెలలకు రూ.150 చొప్పున ఇస్తున్నది. ఈ మొత్తం రూ. 170కు పెంచడమైనది. ఈ విధమైన లోడ్గింగు గ్రాంటు పొందాలంటే ఆ విద్యార్థి కనీసం వసతి గృహానికి 3 మైళ్ళ దూరంలో నివాసం కలిగి ఉండాలి బాలురకు ఆ విధమైన నియమంలేదు ప్రత్యేకించబడిన వయస్సు పరిమితిగలిగి 8వ తరగతి, ఆ పైన చదివే విద్యార్థులందరూ ఈ గ్రాంటు పొందడానికి అర్హులు. షెడ్యూలు జాతుల వారికి విముక్త జాతుల వారికి వయస్సు పరిమితి, దూరపరిమితి వర్తించదు.

రాష్ట్రంలో ఆ విధమైన సబ్సిడీ పొందే హాస్టలులు 90కి ఉన్నాయి అందులో 29,485 మందికి లోడ్గింగు గ్రాంటు అర్హిస్తున్నది. వీటిలో 802 వసతి గృహాలు బాలికలకు ఉద్దేశించబడినవి. వీటిలో 7669 మంది బాలికలు ఉంటున్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, ప్రభుత్వ సబ్సిడీపొందే వసతి గృహాలు యీ రెండూకూడా ఇప్పుడు జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితుల ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయి.

రాష్ట్ర స్కాలర్ షిప్పులు

ఇవి రెండురకాలు. రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్పులు, నాన్ రెసిడెన్షియల్ స్కాలర్ షిప్పులు ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు వృత్తి విద్య, సాంకేతిక విద్య అభ్యసించే విద్యార్థులకు వీటిని మంజూరు చేస్తారు.

నాన్ రెసిడెన్షియల్ స్కాలర్ షిప్పులు

విద్యార్థి దెల్లించవలసినఫీజు, పుస్తకాల ఖర్చు మొదలైన వాటి నిమిత్తం ఇది మంజూరు చేయబడుతుంది. షెడ్యూలు జాతులు మినహా మిగిలిన యోగ్యతగల అందరు విద్యార్థులకూ ప్రీ మెట్రిక్ నాన్ రెసిడెన్షియల్ స్కాలర్ షిప్పులను జిల్లా పరిషత్తులు మంజూరుచేయవచ్చు. పోస్టు మెట్రిక్ నాన్ రెసిడెన్షియల్ స్కాలర్ షిప్పులను ఆయాజిల్లాలు లెక్చర్లు మంజూరు చేస్తారు. అయితే అంటనగరాల విద్యార్థుల విషయములో మాత్రము సాంఘికసంక్షేమశాఖ డైరెక్టరు వీటిని మంజూరుచేస్తారు.

రెసిడెన్షియల్ స్కూల్ షిప్పులు

జిల్లా పరిషత్తులకు సంబంధించిన స్థాయీ సంఘం 8 (బి) సలహామేరకు జిల్లాల లెక్చర్లు వీటిని మంజూరుచేస్తారు. అంటనగరాల్లో సాంఘికసంక్షేమశాఖ డైరెక్టరు మంజూరుచేస్తారు. పాఠశాలలలో, కళాశాలలలో లేదా అన్న స్థలానికి అయిదుగల కిలోమీటర్ల దూరంలో ప్రభుత్వము గుర్తించిన ప్రయివేటు హాస్టలులలో ఉంటుండే విద్యార్థులకు వీటిని మంజూరుచేయడం జరుగుతుంది. ఆ స్థలానికి అనుబంధించివున్న హాస్టలులలో ఉండే విద్యార్థులకు యీదూరం వర్తించదు తెలంగాణా ప్రాంతములో రెసిడెన్షియల్ స్కూల్ షిప్పులు కేవలం హరిజన మత లోనికి మారిన వారికే ఇవ్వడం జరుగుతున్నది. రెసిడెన్షియల్ స్కాలర్ షిప్పుల విషయంలో నాన్ రెసిడెన్షియల్ స్కాలర్ షిప్పులరేట్లుగాక బోర్డింగ్, లాడ్జింగ్ ఛార్జీల విడిగా ఉంటాయి.

1. సబ్సిడీ పొందే హాస్టలులలో నివసించే ఉన్నతపాఠశాల విద్యార్థులకు నెలకు రూ 15 చొప్పున 10 నెలలు ఇస్తారు

2. పాఠశాల హాస్టలులలో నివసించే ఉన్నత తరగతుల విద్యార్థులకు, సబ్సిడీ పొందే హాస్టలులో వుండే కళాశాల విద్యార్థులకు నెలకు రూ 20 చొప్పున గాని, లేదా పాఠశాల వార్డెను తెలియజేసే మొత్తంలో ఏది తక్కువైతే అది ఇస్తారు.

3. హైదరాబాదు, విశాఖపట్టణం, కర్నూలు, గుంటూరులోని కళాశాలల హాస్టలులలో ఉండే కళాశాల విద్యార్థులకు నెలకు రూ. 50 చొప్పున 9 నెలలు ఇస్తారు.

4 ఇతర ప్రదేశాలలోని కళాశాలల హాస్టలులలోని ఉండే కళాశాల విద్యార్థులకు నెలకు రూ. 40 చొప్పున 9 నెలలు ఇస్తారు.

ప్రత్యేక నాన్ రెసిడెన్షియల్ స్కాలర్ షిప్పులు: హాస్టలులలో ప్రవేశం దొరకనివిద్యార్థులకు సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ వీటిని మంజూరుచేస్తారు. వీటి రేటు నెలకు రూ 14 నుంచి 25 వరకు ఉంటుంది.

భారత ప్రభుత్వ స్కాలర్ షిప్పులు

షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు ఇతర వెనుకబడిన కులాలవారికి భారత ప్రభుత్వం యిచ్చే యిస్‌లాడ్ పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్పుల పథకాన్ని విశేషీకరించి వాటి బాధ్యతలను ఆయా రాష్ట్రాల సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్లకు భారత ప్రభుత్వం అప్పగించింది. కేంద్ర ప్రభుత్వ నిధులనుమేరకు ఆయా డైరెక్టర్లు వీటిని మంజూరుచేస్తారు యోగ్యతగల షెడ్యూలు కులాల విద్యార్థులందరకూ వారి వార్షిక పరీక్ష పాసయినంత మాత్రచేత యీ స్కాలర్ షిప్పులను పొందడానికి అర్హులవుతారు వైద్య, ఇంజనీరింగ్ కోర్సులకు సంబంధించిన షెడ్యూలు జాతుల విద్యార్థుల ఒకసారి పరీక్ష తప్పడాన్ని అనుమతించడం జరుగుతుంది షెడ్యూలు జాతుల విద్యార్థులకు మెరిట్ చెప్పుడు.

ఇతర వెనుకబడిన తరగతుల వారికి కులంపాతిపదికపై భారత ప్రభుత్వ స్కాలర్ షిప్పులను మంజూరుచేస్తారు. అయితే 1963-64 నుంచి యీ విధానాన్ని మార్చాలని భారత ప్రభుత్వం నిశ్చయించి కులంతోనిమిత్తంలేకుండా ఆర్థిక పరిస్థితి ప్రాతిపదికగా యీ స్కాలర్ షిప్పులను మంజూరు చేయాలని ఆదేశించింది, విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయం వార్షికంగా రు. 1500 ఉన్నవారికి, వైద్య, సాంకేతిక విద్యార్థుల విషయంలో వార్షిక ఆదాయము రు 2400 ఉన్నవారికి యీ స్కాలరుషిప్పులు యిస్తుండాయి.

వివిధకోర్సులకు రెండిన విద్యకు నిర్వహణ ఖర్చులకు నెలవారి రేట్లు దిగువ విధంగా ఉన్నాయి.

హాస్టలులో ఉండేవారికి రు. 40 నుంచి 75 వరకు.

పాఠశాలలో చదివే విద్యార్థులు. రు. 27 నుంచి 60 వరకు.

గుర్తించబడిన విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులకే యీస్కాలర్ షిప్పులు ఇవ్వబడుతాయి.

వృత్తి విద్యాకోర్సులలో చదువుతున్న విద్యార్థులకు అధ్యయన పర్యటనలలో రైలు, బస్సు ఛార్జీలు మొదలయిన కనీస ఖర్చులను హార్షికంగా రు. 100 ల పరిమితికి అత్యయన ఖర్చులు ఇవ్వబడుతుంది. అయితే కోర్సు పూర్తిచేయడానికి యీ అధ్యయన పర్యటన అవసరమని విద్యాసంస్థ అధిపతి సర్టిఫికెట్టు ఇవ్వాలి.

ఈ పథకం పరిశోధనా స్కాలర్లకు పరిశోధనలవిషయాలపైవింగ్ ఫీటింగ్ ఛార్జీలనిమిత్తం గరిష్ట పరిమితిలో రు. 100లు ఇవ్వబడ్డాయి. విద్యాసంస్థ అధిపతి సిఫార్సుపై యీ మొత్తము ఇవ్వబడుతుంది.

భారత ప్రధాని రాక డిశంబరు 11-12 తేదీలకు వాయిదా

శ్రీ శాస్త్రి స్వర్ణ తులాభారం తప్పకజరుగుతుందని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, నవం 10

భారత ప్రధాని శ్రీ లాల్ బహదుర్ శాస్త్రి లోగడ అనుకున్నట్లు ఈ నెల మూడవవారంలో కాక, డిశంబరు 11, 12 తేదీలలో మన రాష్ట్రంలో పర్యటించనున్నారని ఢిల్లీనుండివచ్చిన మన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికా విలేఖరులకు చెప్పారు

భారత ప్రధాని మన రాష్ట్రములో ఉన్నరోజుల్లో హైదరాబాద్‌లోని భారీ విద్యుత్ కర్మాగారానికి శంకుస్థాపన జరుపుతారు. నగరంలో జరిగే పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తారు. నాగార్జునసాగర్ పాలెకు నీళ్ళొచ్చాన్ని తనిఖీచేసి, అచ్చట జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు విశాఖపట్టణం, రాజమండ్రి నగరాలలో జరిగే బహిరంగ సభల్లోకూడా శ్రీ శాస్త్రి ప్రసంగిస్తారు.

ఈ కార్యక్రమ వివరాలను ఇంకా తయారు చేయవలసి ఉన్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

లోగడ నిర్ణయించినట్లు శ్రీశాస్త్రి స్వర్ణతులాభారం తప్పక జరుగగలదని కూడా ముఖ్యమంత్రి చెప్పారు. తులాభారం తిరుపతిలో జరుపాలా లేక హైదరాబాదులో జరుపాలా అన్న విషయం మాత్రం ఇంకా నిర్ణయించ బడవలసి ఉందని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు

విందులపై ఆంక్షల విధిస్తూ ప్రభుత్వ ఉత్తరువు

నిబంధనలను ఉల్లంఘించిన వారిపై శిక్ష విధించబడుతుందని వివరణ

హైదరాబాద్, నవంబర్ 10

మామూలుగా జరిగే విందులలో ఇంటి యజమానితో సహా 25 మందికి మించి భోజనం పెట్టకూడదనీ, వివాహాది శుభ కార్యాల సందర్భంలోనూ, జన్మదినోత్సవాల సందర్భంలోనూ జరిగే విందులలోనూ వందమందికి మించి భోజనం పెట్టకూడదనీ ప్రభుత్వం నిర్ణయించింది

ప్రభుత్వం జారీచేసిన ఆర్డరు ప్రకారము, భోజనపదార్థాలు భారతీయ పద్ధతులలో తయారుచేసినా, పాశ్చాత్య పద్ధతిలో తయారుచేసినా, ప్రధాన ఆహారం ఒక్కటి ఉపాహారం ఒక్కటి గాని, రెండు ఉపాహారాలుగాని పెట్టడం చాలు. ఈ పరిమితికిమించి, పదార్థాలు తయారు చేయరాదు.

ఇవికాక, రొట్టె, బిస్కెట్లు, జామ్, పండ్లు, పండ్లరసం, కూర, అప్పడాలు, ఊరగాయలు పచ్చడులు ఇత్యాదులు వడ్డించవచ్చు ఈ రకమైన పదార్థాలకు పరిమితిలేదు

ఈఆర్డరు ప్రకారం అధికారంపొందిన ఏ ప్రభుత్వోద్యోగి అయినా, వ్యక్తి అయినా కోరినట్లయితే, ఈ నిబంధనలను సడలించవచ్చు.

ఈ ప్రభుత్వ ఆర్డరు ప్రకారం, అమలు మానించినట్లయితే సోదాచేసి, ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ ప్రొసీజరు కోడ్‌లోని 102.108 సెక్షనుల ప్రకారం కేసు పెడతారు.

బెంగుళూరు పరికరాల పరిశోధనాలయానికి సహాయం

లండన్, నవం 10

బెంగుళూరులో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సులో పరికరాల కేంద్ర పరిశోధనాలయాన్ని నెలకొల్పడంలో బ్రిటిష్ నిపుణులు ఆచార్య కె. జె హోబెల్ సహాయపడినారు భారత దేశంలో వారి రెండుసంవత్సరాలఉద్యోగము పూర్తిఅయినది. కాంతిపరికరాల శాస్త్రం- ఆప్టిక్స్-లో నిపుణుడు ఆచార్య కె జె హోబెల్ బ్రిటిష్ నేషనల్ ఫిజికల్ లేబొరేటరీలో వారి ఉద్యోగం. కొలంబో ప్రణాళిక పాత్రతో 1963లో వారు ఇండియాలో పనిచెయ్యడానికి నియమితులైనారు.

కాంతి పరికరాలను తయారుచేసే వారికి కావలసిన సౌకర్యాలను బెంగుళూరు పరిశోధనాలయము ఏర్పాటు చేస్తుంది. ఇప్పటికే ఈ పరిశోధనాలయములో నెలకొల్పిన లేదా త్వరలో నెలకొల్పబోతున్నపరికరాలలో ఎలెక్ట్రాన్ మైక్రోస్కోపు, డిజిటల్ కంప్యూటర్, మాస్ స్పెక్ట్రోమీటర్, స్పెక్ట్రోఫోటో మీటర్ వంటివి కలవు

ఈ పరికరాలతో పని చేయడములో ఈ పరిశోధనాలయంలోని ఉద్యోగులు సహాయపడ్డారు; అంతేకాదు ప్రయుక్త పరిశోధనలుజరిపిస్తున్నారు శాస్త్రీయ పరికరాల నమూనాలను తయారుచేయడంలో నిమగ్నులైయున్నారు. పరిశోధనాలయానికి కావలసిన హంగులన్నీ అమరిన తరువాత పరికరాల నమూనాలను తయారు చేయడంనేర్పే కోర్సులు ప్రారంభమవుతవి.

టనలలో రైలు, బస్సు ఛార్జీలు మొదలయిన కనీస ఖర్చులను హార్షికంగా రు. 100 ల పరిమితికి అత్యయన ఖర్చులు ఇవ్వబడుతుంది. అయితే కోర్సు పూర్తిచేయడానికి యీ అధ్యయన పర్యటన అవసరమని విద్యాసంస్థ అధిపతి సర్టిఫికెట్టు ఇవ్వాలి.

ఈ పథకం పరిశోధనా స్కాలర్లకు పరిశోధనలవిషయాలపైవింగ్ ఫీటింగ్ ఛార్జీలనిమిత్తం గరిష్ట పరిమితిలో రు. 100లు ఇవ్వబడ్డాయి. విద్యాసంస్థ అధిపతి సిఫార్సుపై యీ మొత్తము ఇవ్వబడుతుంది.

విద్యుత్ ఆగిపోయి న్యూయార్కులో అంధకారం

కొన్ని గంటలపాటు ప్రజ అయోమయ స్థితి

న్యూయార్కు, నవం 10

గతరాత్రి విద్యుత్ సరఫరా ఆగిపోవడ వల్ల 80 మిలియన్ల అమెరికనులు న్యూయార్కు మహానగరం అంధకారంలో గందరగోళంలో మునిగిపోయింది.

ఇక్కడి భూగర్భరైల్వేలైనులపై ఆగిపోయిన విద్యుత్ రైలుబండ్లలో 250 మంది ప్రజలుండిరి ఈ రైలుబండ్లు కాని మూసివుంచిన వాని తలుపులు కదిలిలుగాని కదలకుండా చీకట్లోనే ఉండిపోయినవి. తిప్పుల నివారు తమ ఆస్తులకు చేరకుండనే మధ్యలో తిరిగి స్వర్గంలోవలె అగిపోవలసి వచ్చింది.

నయాగరా జలపాతంనుండి సరఫర

ఆంధ్రప్రదేశ్‌లో పశు సంపద

1961వ సెక్కల ప్రకారం భారత దేశంలోని మొత్తం పశువులు, కోళ్లు, మేకలు అదిగాగల జంతుజాలం సంఖ్యలో నాలుగోవంతు ఆంధ్రప్రదేశ్‌లో వున్నట్లు వెల్లడైంది. కేవలం పశువుల సంఖ్యనే పరిశీలిస్తే పదోవంతు, గొర్రెల సంఖ్యలో అయిదోవంతు. కోళ్ళ సంఖ్యలో ఆరోవంతు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఉన్నాయి. చివరి రెండింటిలోనూ ఆంధ్రప్రదేశ్ మిగతా రాష్ట్రాలను అధిగమించింది.

మన రాష్ట్రము వ్యావసాయిక రాష్ట్రం. మన ప్రజల్లో అధిక సంఖ్యాకులు తమ జీవనస్థితికి వ్యవసాయమునే ఆధారపడుతున్నారు. వ్యవసాయానికి పశుగణాలకు అవినాభావ సంబంధముంది. రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థమీద పశుసంపద ప్రభావం అధికంగా ఉంది. వ్యవసాయానికి ఎద్దు ముఖ్యాంగం. దానిమట్టునే వ్యవసాయము ఆపరిత్రమైతుంది. పాలం దున్నడము లగాయతుపండినపంటను మార్కెటుకు చేరవేసే వరకూ రైతుల ఆర్థిక వ్యవస్థలో ఎద్దు ప్రధాన పాత్ర వహిస్తున్నది. రాష్ట్ర వ్యవసాయ ప్రగతికి అత్యవసరమైన, దృఢమైన ఎద్దుల అవసరం అంతయిపోతుంది.

పశుగణాల ఆరోగ్యాన్ని పరిరక్షించాలంటే పశువులకువచ్చే వివిధవ్యాధులను అరికట్టాలి. తద్వారా వ్యవసాయ కార్యక్రమాలు, పాల దిగుబడులకు అంతరాయం కలుగకుండా చూడాలి.

పశువులు అంటువ్యాధుల బారిన పడకుండా పశాలంలో తగుచర్యలు తీసుకొని శాస్త్రీయ పద్ధతుల ద్వారా నివారణ రూపొందించిన మేలుజాతి సంకర పశుసంపదను పరిరక్షించవలసిన బాధ్యతపశుగణాభివృద్ధిశాఖమీదఆధారపడిఉన్నది. ఈ ఉద్దేశంతోనే ఈ శాఖ పంచవర్ష ప్రణాళిక కింద వివిధ పథకాలను రూపొందించింది. అనేకముఖ్యమైన పథకాలను తొలి, ద్వితీయ పంచవర్ష ప్రణాళికాకాలంలో విజయవంతముగా అమలు జరిపింది. సౌలభ్యము కొరకు యీ శాఖ చేపట్టే పనులు మూడువిధాలుగా వేరుపెయ్యవచ్చు 1. పశుగణాభివృద్ధి, 2 వైద్య సహాయము, 3 విద్య, పరిశోధన.

ఆంధ్రప్రదేశులో మొత్తము 8,26,51,200 పశువులు వున్నాయి అంటే దేశము మొత్తము పశుసంపదలో ఇది పదోవంతు అన్నమాట. రాష్ట్రంలో ఎక్కువగానే మేలుజాతి పశువులశాలు వున్నాయి. ఒంగోలుజాతి పశువులు. మాల్వీపశువులు, వెల్లూరు, బళ్ళారిగొర్రెలుజాగా ప్రసిద్ధిగాంచినవి. అసీల్ రకం అన్న ఒక రకం కోళ్ళకు ఆంధ్రప్రదేశు స్వస్థలం. ఒంగోలు పశువులకు అంతర్జాతీయ ఖ్యాతివుంది.

మనప్రాంతీయ గేదెల స్థాయిని మెరుగుపరచడానికై రాష్ట్రములో ముర్రాజాతి ప్రవేశపెట్టడంజరిగింది 1965-66 సంలో మన రాష్ట్రములో వివిధ ప్రాంతాలలో మొత్తం 14పశు, పాడిక్షేత్రాలు పనిచేస్తున్నాయి. ప్రాంతీయమైన రకాలస్థాయిని అభివృద్ధి పరచడానికి వీలుగా గ్రామాలలోని పశువుల పెంపకందార్లకూ, కీలక గ్రామీణ యూనిట్లకు, పశువీర్యము సేకరణ కేంద్రాలకు పరపరాచేసే నిమిత్తము పాడిగృహాలను తయారు చేయడమే రాష్ట్రంలోని పైక్షేత్రాల ప్రధాన కార్యక్రమమైనప్పటికీ యీ క్షేత్రాలను వివిధ కార్యక్రమాలకు వీలుగా వివిధ ప్రధాన వర్గాల కింద విడదీయడము జరిగింది. అవి-పశు క్షేత్రాలు, పశువులు-పాడిక్షేత్రాలు, పశువుల ఉత్పత్తి క్షేత్రాలు, పాడి క్షేత్రాలు.

60 వేలకు పైచిలుకు జనాభాగల పట్టణ ప్రాంతాలలో యీక్షేత్రాలను స్థాపించడంలో ప్రధానోద్దేశం ఆ పట్టణానికి అవసరమైన పాలను సరఫరా చేయడమే. పాలఉత్పత్తి, సరఫరా ప్రధానమైన లక్ష్యంగాకపోయినా పశువు ఉత్పత్తి క్షేత్రంలో అదికూడా ఒక అనుబంధ కార్యక్రమమే. పశువుల పెంపకందార్లకు శాస్త్రీయపద్ధతులను తెలియజెప్పి, ఎక్కువ పాలదిగుబడికి తీసుకోవలసిన చర్యలను ఎరుకపరచడముతోపాటు వ్యాధి నివారణచర్యలను తెలియజెప్పే ప్రదర్శనా కేంద్రాలుగా యీ క్షేత్రాలను ఒకరకంగా పేర్కొనవచ్చును. 1964-65 లో యీ క్షేత్రాలు 217 ఆబోతుల్ని తయారు చేశాయి. దీనికితోడు పెయ్యలసంఖ్య మరొక 221 పెరిగింది. 116 69లక్షల కిలోగ్రాముల పశుగ్రాసము ఉత్పత్తి చేయబడింది. 12.15 లక్షల కిలోగ్రాముల పాలు వైప్రొడక్టుగా లభించాయి ఈ పాలను అనుపత్రులకు, విద్యా సంస్థలకు ప్రజలకు సరఫరా చేయడం జరిగింది. ఈ క్షేత్రాల మీద రూ. 17 లక్షలు వెచ్చించగా రూ. 12 లక్షలు ఆదాయం వచ్చింది. వీటితోడు యిక్కడపుట్టిన పెయ్యలు ఆదనముగా లెక్కించవలసి వుంటుంది.

నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతము క్రింద గుంటూరు, నల్గొండ జిల్లాలలో ఒంగోలు, ముర్రాజాతి ఎద్దుల్ని, ఖమ్మం ప్రాజెక్టు క్రింద ఆదిలాబాదు జిల్లాలో ముర్రాజాతి ఎద్దుల్ని, ఖమ్మం ప్రాజెక్టుక్రింద ఆదిలాబాదు జిల్లాలో ముర్రాజాతిగేదెల్ని పంపిణీ చేయడము జరిగింది.

ద్వితీయ, తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలములో ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు అందుబాటుగా వుండేవిధంగా పశుగణాభివృద్ధిశాఖపై కేంద్రాలను ఆరింటిని యేర్పాటు చేసినది. మరో మూడు యేర్పాటుపుతూవున్నాయి. ఇటీవలే స్వీడన్ నుండి ఎఫ్. ఎ. ఒ. నిపుణులు భారత దేశానికి విచ్చేశారు. వీరు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించిన సందర్భములో ఈ కేంద్రాలు కొన్నిటిని సందర్శించారు. ఈ కేంద్రాల పనితీరును వీరు ప్రశంసించారు.

ఇటువంటి కేంద్రాలను యితర రాష్ట్రాలలో కూడా యేర్పాటుచేయమని ఆయా రాష్ట్రాలకు సిఫారసులు కూడా చేశారు.

పాలఉత్పత్తిని అధికంచేసే ఉద్దేశముతో, ముఖ్యముగా హైదరాబాదు, విజయవాడల చుట్టువట్ల పశువుల పెంపకం ప్రాంతాలలో పాలదిగుబడిని అధికం చేసే ఉద్దేశముతో అమెరికా నుండి హైఫర్ పథకం క్రింద జెర్సీఆబోతుల్ని దిగుమతి చేసుకోవడము జరిగింది. ఇవి యిప్పుడు పశువులవీర్యం సేకరణ కేంద్రాలలో వున్నాయి. ప్రాంతీయ ఆవులకు వీటి వీర్యాన్ని యెక్కించి, తద్వారా మేలుజాతి దూడల్ని, అధిక పాల దిగుబడిని సాధిస్తారు.

ఫరల పెరుగుదల దృష్ట్యా మాంసకూరగాయలు, పండ్లు, పాలు, మాంసం, గుడ్లు, చేపలు మొదలయిన జీవితావసర ఆహార పదార్థాల ధరల పెరుగుదలను నిరోధించే దృష్ట్యాకూడా దేశములో నిత్యావసర ఆహార పదార్థాల కొరతను తీర్చడానికి వీలుగా వ్యవసాయ ఉత్పత్తులను యిలోధికం చేసే పథకాలను భారత ప్రభుత్వం ప్రారంభించింది. రాష్ట్రములో దిగువ తెల్పిన పాలుగు పథకాలను పశుపోషణ శాఖ ప్రారంభించింది.

1. విజయవాడ, హైదరాబాదులలో తీవ్రతర పశుగణాభివృద్ధి బ్లాకులు.
2 గొర్రెల పోషణాభివృద్ధి.
3. హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్నాలలో గుడ్లు, కోళ్ళ పెంపకం- మార్కెటింగ్ కేంద్రాలు,
4. పందుల అభివృద్ధి పందిమాంసం ఫ్యాక్టరీ.

ఈ పథకం క్రింద విజయవాడ, హైదరాబాదులలోని పాలక్షేత్రం ప్రాంతాలలో రెండు తీవ్రతర పశుగణాభివృద్ధి బ్లాకులను నెలకొల్పుతారు. శాస్త్రీయ పద్ధతిలో మిశ్రమజాతి పశువులను, పాడి పశువుల పోషణాభివృద్ధిచేసి పాలఉత్పత్తిని అధికం చేయడమే యీ పథకం ఉద్దేశం. 4 ప్రధాన యూనిట్లు 100 పశ్ యూనిట్ల కొప్పున యిటువంటి 2 బ్లాకులు పనిచేస్తున్నాయి. ఈ పథకం అమలుకు వీలుగా రెండు సంవత్సరాలకు 1964-66 రు. 62 లక్షల మొత్తాన్ని కేటాయించారు.

878 మంది పాకిస్తానీల వధ

న్యూఢిల్లీ, నవం 10

యుద్ధవిరమణకార్యాత్ర 878 మంది పాకిస్తానీలు వధింపబడినారని నేడు లోకసభలో రక్షణ మంత్రి చ్యవన్ తెలిపారు. ఈ కాలంలో చంపబడిన భారతీయుల సంఖ్య 262 పాకిస్తాన్ నవంబర్ 8 వరకు 965 యుద్ధ విరమణ ఉల్లంఘనల జరిపింది.

ఇండియా వచ్చిన అమెరికన్ యువ కర్షకులు భారత వ్యవసాయ సమస్యల తెలుసుకుంటున్నదృశ్యం.

పెద్దపల్లిలోగోసంవర్ధన సప్తాహం

హైదరాబాద్, నవంబర్ 10

పెద్దపల్లిలో గతవారం పంచాయత్ సమితి ఆధ్వర్యాన గోసంవర్ధన సప్తాహం జరిపారు. పెద్దపల్లి వీధులగుండా ఆవులను, ఎద్దులను ఊరేగించారు. వీటి ప్రదర్శన గూడా ఒకటి ఏర్పాటు చేశారు. ఉత్తమజాతికి చెందిన పశువులకుగాను 8 మంది పశువుల యజమానులకు బహుమతులివ్వబడ్డాయి.

భారతదేశంలో శిశు సహాయనిధి కార్యకలాపాలు

లండన్, నవంబరు10

ఇండియాలో శిశు సంరక్షణ నిధి కార్యకలాపాలను ఇంకా ఎక్కువగా కొనసాగించవలసినదిగా లాలా అభ్యర్థనలు వస్తున్నవి ఈనిధి వార్షికనివేదిక యీ సంగతిని విశదంచేస్తున్నది.

టిబెటన్ పిల్లల కోసము రెండు నివాసగృహాలను శిశుసహాయనిధి నిర్వహిస్తున్నది. 800మంది టిబెటన్ పిల్లలకు ఈకేంద్రాలలో ఆహారం, వైద్య చికిత్స, విద్యాబోధన లభిస్తున్నవి.

రోడ్ల నిర్మాణములో పనిచేస్తున్న టిబెట్ శరణార్థులకు వైద్యసహాయ మందజేసి, శారీరకశిక్షణాలలోని వైద్య పరిజ్ఞానికలకు శిక్షణఇచ్చే పథకం పరిశీలనలో ఉన్నది.

దలైలామా నివాసం చేరువలోని ధర్మశాలలో ఈనిశాలాకు మాటన్ ఒకరు పనిచేస్తున్నారు. 500 మంది పిల్లల ఆరోగ్య సంరక్షణ ఆమె బాధ్యత. స్విట్జెర్లాండ్ డాక్టరు ఒకరు ఈ కృషిలో ఆమెకు సహాయపడుతున్నారు.

ఇండియాలో పాస్టిశాహారోద్యమానికి తొమ్మిదివాన్లనుతనిధి సమ్మతి చేయనున్నది.

రొక్కంగానూ, వస్తురూపంలోనూ ఈ సంవత్సరం యీ నిధికి మొత్తము రూ15,00,000ల విరాళము వచ్చినది.

ఈ నిధి పోషిస్తున్న పిల్లల సంఖ్య ఎక్కువపడుతున్నది. రోజూ సుమారు 1,00,000 మంది పిల్లల పోషణ జరుగుతున్నది ఈ నిధి ఆధ్వర్యాన. నర్సులూ, డాక్టర్లూ, సంక్షేమకార్యకర్తల వంటివారు 650మంది ఈ నిధి ఆధ్వర్యాన పనిచేస్తున్నారు. వీరిలో 600 మంది స్థానికులు. ఈ నాలుగు సంవత్సరాలలో మొత్తము 91 దేశాలలో పిల్లలకు ఈ నిధి సహాయమందినది.

యు ఎస్. పాకిస్తానుకు ఆయుధ సహాయాన్ని ఆపివేది

లోకసభలో స్వర్ణసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, నవం 10

యునైటెడ్ స్టేట్స్ పాకిస్తానుకు ఆయుధసహాయాన్ని ఆపివేసిందని జాటోనెట్టో, సీటో కూటములలోని తన మిత్రదేశాలకు తాను సహాయముగా ఇచ్చిన ఆయుధాలను గూడా పాకిస్తానుకు ఇవ్వవలదనికోరిందని విదేశీవ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ లోకసభలో తెలిపారు. పి.సి. జాయవాపేరు ప్రశ్నకు స్వర్ణసింగు ఈసమాధానాన్ని ఇచ్చారు.

యు.ఎన్., బ్రిటన్‌ల చర్యపై చ్యవన్ విమర్శ

న్యూఢిల్లీ, నవం 10

దురాక్రమణకు గురైన భారతదేశాన్ని, దురాక్రమణ జరిపిన పాకిస్తాన్‌ను ఒకటిగా అమర్చి రెండిటికీ గూడా రక్షణ సామగ్రి సరఫరాను యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్‌లు ఆపివేయడం ఏమాత్రం న్యాయం కాదు పోయినా తిరిగి ఈరక్షణ సహాయాన్ని పునరుద్ధరించుమని ఈదేశాలను ప్రస్తుత పరిస్థితులలో కోరడం వలన ప్రయోజనము ఏమీ కలుగలేదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నేడు లోకసభలో తెలిపారు.

తిరిగి కాశ్మీరు విద్యాలయాల ప్రారంభం

శ్రీనగర్, నవం 10

గతమాసములో ప్రభుత్వ ఆజ్ఞల ప్రకారం మూయబడిన అన్ని విద్యాలయాలను తిరిగి తెరవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

గత మాసములో కొన్ని వర్గాల ప్రోత్సాహంవల్ల హింసాచర్యలు, అల్లరి చెలరేగింది. దానిని పురస్కరించుకొని ప్రభుత్వము విద్యాలయాలన్నీ మూసివేయించింది.

క్రొత్తది!

అవెదన్®

అద్భుతమగు 'అపప్'తో త్వరగా, సురక్షితముగా, నిశ్చయముగా తగ్గిపోవును

వివరాలకు 1-2 పేజీలు

ఒక్కసారి ఇంజక్షనుకు 8 పైసలు మరియు పన్నుతో మాత్రమే!

అవెదన్®

పిల్లలలో పనిచేయును —
పెద్దలకు సంబంధించి పనిచేయును!

TTT ఇన్టర్నేషనల్®

పంపిణీదారులు కావలెను

బ్రిటన్‌లో 20,000 మంది కామన్‌వెల్తు విద్యార్థులు

లండన్, నవం 10

1964-65లో బ్రిటన్‌లోని విశ్వవిద్యాలయాలూ, ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలవంటి విద్యాసంస్థలలో కామన్‌వెల్తు ఉపకారవేతనం పొందేవారూ, రోజూ కొంతసేపు శిక్షణ పొందేవారూ మొత్తం 20,000 మంది కామన్‌వెల్తు విద్యార్థులున్నారు కామన్వెల్తు వ్యవహారాల మంత్రి శ్రీ డెన్నిస్ హీలీ పార్లమెంటులో నిన్న చెప్పారు.

గత మూడు సంవత్సరాలలోకంటే యీసంఖ్య 8,000 ఎక్కువ అని శ్రీయుతి పట్రిషియా హిల్లిగుమ్స్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

1962లో వలస చట్టం అమలులోకి వచ్చినప్పటినుంచీ 6,488మంది కామన్‌వెల్తు ఉపాధ్యాయులకు అనుమతి పత్రాలనివ్వడం జరిగిందని మరో ప్రశ్నకు సమాధానంలో మంత్రి వివరించినారు.

ట్రాఫిక్ గీతలను చెరిపేసిన మున్సిపాలిటీ సిబ్బంది

హైదరాబాద్, నవం 10

ప్రభుత్వశాఖలలో సమన్వయం, పరస్పర సహకారం లేనిపక్షంలో ప్రజలకు ఎలావస్తాయో ఈనిన్న సంఘటన ఒక నిదర్శనం.

చిక్కడపల్లి రోడ్లపై ఇటీవల పోలీసు శాఖవారు ట్రాఫిక్ గుర్తుల కోసం రోడ్ల పొడవునా తెల్లరంగు గీతలు వేశారు. పోలీసులు ఆగీతలు వేసి వెళ్ళిపోగానే పురపాలక సంఘం పనివాళ్లువచ్చి అదేరోడ్డుపై కారు పక్కనే రోడ్డు మరమ్మతులు ప్రారంభించారు. పోలీసులు వేసిన ట్రాఫిక్ గుర్తులు ఇవ్వాడు కనపడకుండా పోయాయి.

ఈఉదంతాన్ని నేడు రోడ్డురవాణా సంస్థఅధికారి ఒకరు చెబుతూ ప్రభుత్వశాఖలలో సమన్వయం వుంటే ఈ రకముగా జరిగేదికాదని అన్నారు.

ఉత్తమ చిత్రకారుడు శ్రీ రామారావు

లండన్ ప్రదర్శనలో ప్రశంసలు

లండన్, నవం 10

లండన్, కామన్వెల్తు ఇన్‌స్టిట్యూటులో నిన్న ప్రారంభమైన కామన్‌వెల్తు చిత్రకళా ప్రదర్శనలో ఉత్తమ కళాకారుడుగా శ్రీ రామారావు ఎన్నికైనారు. రెండుసంవత్సరాల కొకసారి జరుగుతుంది ఈప్రదర్శన. శ్రీ రామారావు వయస్సు 29 సంవత్సరాలు.

శ్రీ రామారావు చిత్రించిన కళాఖండములు అమెరికా, లండన్‌లలో ప్రదర్శించినారు. వారికి లాగ్డ్ కాప్లనిన్న ఒకటెక్కును బహుమతిగా ఇచ్చినారు. బహుమతి డబ్బును లాగ్డ్ కాప్లనిన్న విరాళంగా ఇచ్చారు. ప్రదర్శన ఏర్పాటుకు సహాయపడినారు.

1962నుంచీ శ్రీ రామారావు విదేశాలలో పనిచేస్తున్నారు. ఈగౌరవం లభించినందుకు సంతోషం ప్రకటిస్తూ ఇట్లాఅన్నారు "లండన్‌లో నేను చూపిన గొప్ప ప్రదర్శనలో ఇది ఒకటి కావడంవల్ల నాకు బహుమతి లభించడం ఆశ్చర్యం కలిగించింది."

ఈప్రదర్శన నవంబరు 28 వరకూ ఉంటుంది. ఆస్ట్రేలియా, కెనడా, ఇండియా, హాంగ్ కాంగ్, జమైకా, న్యూజీలాండ్, పాకిస్తాన్, ట్రినిడాడ్ నుండి వచ్చిన చిత్రకళాఖండములను ప్రదర్శనలో చూపిస్తున్నారు.

కిందటిసారి ఈప్రదర్శన లండన్‌లో 1963లో జరిగినది. బ్రిటన్‌లో నివసిస్తున్న కామన్‌వెల్తు కళాకారుల కళాఖండాలను బ్రిటిష్ ప్రజలకు పరిచయం చేయడం, చిత్రకళారంగంలో వారు పాటించిన ఘన విజయాలను వారి దేశాలకు తెలియజేయడం యీ ప్రదర్శన లక్ష్యాలు.

మరో భారతీయ కళాకారుడు జాల్ రాజ్ ఖన్నా కళాఖండములను కూడా యీప్రదర్శనలో చూపిస్తున్నారు. మొదటి ప్రదర్శనకు చిత్రకళా ఖండములను పంపిన కళాకారులు తయారుచేసిన తొమ్మిదిలను కూడా యీప్రదర్శనలో చూపిస్తున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని జపాన్ కౌన్సిల్ జనరల్ ఎన్. టకాకే ఢిల్లీలోని జపాన్ రాయబారకార్యాలయ ప్రథమ కార్యదర్శి మికి ఈనెల 9 వ తేదీన కలిశారు.

అధికోత్పత్తికై స్వయంచాలక యంత్ర శాస్త్రం

మొక్కల పెంపకాన్ని రెండు పద్ధతుల ద్వారా అభివృద్ధిచేయవచ్చు. కొత్త రకాల మొక్కలను సృష్టించి పెంచడం, లేదా వాటి పెరుగుదలకు తోడ్పడే పరిసర పరిస్థితులను మార్చడం. అంటే వాటికి కావలసిన, వేడిమి, నీరు, పోషక పదార్థాలు మొదలైన వాటిని క్రమబద్ధమొనర్చడం, అందులో ఎక్కువ పంట లభించే సమ్మేళనను సాధించటం.

మొక్కలు జాలావిషయాలలో వాటి పరిసరాలమీద ఆధారపడి వుంటాయి. అవి ప్రధానముగాఆయా పరిసరకాలకు అనుగుణమైన స్వీయ క్రమబద్ధ విధానాన్ని అలవర్చుకుంటాయి. సాంకేతిక శాస్త్రంలో దీనిని స్వీయ సంధానము అంటారు. అవి ముందుగానే తయారుచేయబడిన ఒక కార్యక్రమాన్ని అనుసరించి ప్రవర్తించడమేగాక, తమకు అత్యంత అనుకూలమైన పరిస్థితి ఏదోకూడ తెలుసుకోగల్గుతాయి.

ప్రధానమైన అభీష్ట పరిమాణాలు అంటే, తడి ఎంతవుండాలి. రెమ్మలు మొదలైన భాగాలు ఎలా వుండాలి మొదలైన వాటినన్నిటినీ ఒక స్వప్నమైన స్థాయిలో వుండేటట్లు చూసుకుంటాయి. ఉదాహరణకు పొద్దుతిరుగుడు పువ్వు ప్రవర్తననే చూద్దాం. తనకు సాధ్యమైనంత ఎక్కువ సూర్యరశ్మి లభించేలాగ అది సూర్యుడు ఎటు నడుస్తుంటే అటే తిరుగుతూ వుంటుంది.

పరిస్థితులకు అనుగుణంగా ప్రవర్తించడంలో మొక్కలకు మరొక రకమైన లక్షణం కూడా వుంది. అదేమంటే తమలోనున్న స్వయంచాలక యంత్ర విధానంయొక్క అనుభవాన్ని ఉపయోగించుకోడం. మరోలా చెప్పాలంటే తమ జ్ఞాపక శక్తిని వినియోగించుకోడం. మొక్కల శరీర ధర్మాలను మనం నిరంతరం పరిశీలించుతూంటే, వాటికి ఒక రకమైన జ్ఞాపక శక్తి వుందని తెలుసుకోగల్గుతాం. కంతకు ముందు ఏ పరిస్థితులలో అవి ఏ విధమైన క్రమవిధానాలను అనుసరించాయో వాటినే ఆ పరిస్థితులు తిరిగి వచ్చినప్పుడు అనుసరించుతూ వుంటాయి.

మొక్కలలోగల యీ స్వీయ సంధాన శక్తినీ, సామర్థ్యాన్నీ గురించి పరిశీలన జరిపిన తరువాత, శాస్త్రజ్ఞులు, మొక్కలను కృత్రిమ శాంతికి గురిఅయ్యేటట్లు చేశారు. ఆటోమేటిక్ సాధనాలను అమరిస్తే, తమకు వెల్తురు అవసరమైనప్పుడల్లా ఆ మొక్కలే దీపాలను స్విచ్ ఆనుచేసుకునేవి. ఇందులో గమనించవలసిన మరో విషయం ఏమంటే, ఆ మొక్కలు దీపాలను స్విచ్ ఆనుచేసి వుంచే కాలం, మన పగటికాలంతో సరిపోయేది.

అదేవిధంగా, మొక్కలకు నీరు కావలసివచ్చినప్పుడల్లా అవే ఆటోమేటిక్‌గా నీటిని చల్లుకునే విధానం మీద కూడా ప్రయోగాలుచేసి చూశారు. మొక్కలకునీరు ఎప్పుడు కావలసివస్తుంది? ఎంత కావలసి వస్తుంది? అనే విషయం తెలుసుకోడానికి వారు రెండు పద్ధతులవలంబించారు. మొక్కలలోనుంచి ఎంత నీరు ఆవిరిగా మారుతుందో, మొక్కల ఆకులకు నీరు ఎంత వేగంతో సప్లయి అవుతోందో కొలిచారు. బాహ్య చిహ్నాల ద్వారా మనకు తెలిసే దానికంటె ముందుగానే, మొక్కలలో ఏర్పడిన నీటి కొరతను గురించి తెల్సుకొనగల్గారు. కాని, ఆకులకు నీరు సప్లయి అయేవేగం అధికమైనకు ఎక్కువ ఉపయోగకరంగా కనబడింది. ఈ పరిశోధనల ఫలితంగా మొక్కలకు నీరు ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఆ మొక్కలే నీటి సరఫరా సాధనాలను స్విచ్ ఆనుచేసుకునే ఏర్పాటు చేయగల్గాము.

ఇప్పుడు మొక్కలకు కావలసిన గాలి విషయమై పరిశోధనలు జరుగుతున్నాయి. ఆ విధంగా వేడిమి, నీరు, గాలి మొదలైన మూడు ముఖ్య విషయాలలో, పనిచేసే స్వయంచాలక యంత్ర విధానాలు ఏమిటో తెలుసుకోనబడ్డాయి. మొక్కలలో యీ మూడు విధానాలూ ఒక సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిసింది.

ఇప్పుడిక మానవుని కర్తవ్యమల్లా, మొక్కలు ఎంత ఎక్కువ పంటనివ్వగల్గితే అంత పంటనూ ఇచ్చేటందుకు అనుకూల పరిస్థితులను కల్పించడం.

ఈ పని కూడా పెద్ద కష్టమైనదిగా కనిపించదు. అయితే దీని కొక పద్ధతిని రూపొందించవలసి వుంటుంది. ఆ పద్ధతి ఇలావుండాలి. వ్యవసాయ భూములు, అక్కడి వాతావరణం, అక్కడ లభించే వెల్తురు, గాలి, నీరు, అది ఆవిరిగా మారే వేగమూ మొదలైన విషయాలన్నిటిని గురించి పూర్తి సమాచారం ముందుగానే సేకరింపబడాలి. ఈ సమాచారమంతా కేంద్ర కంట్రోలు స్థావరానికి అందజేయబడాలి, ఆ స్థావరం ఆ సమాచారాన్నంతనీ ప్రాసెస్ చేస్తుంది. ఎక్కడ ఏ లోపం వుందో అది వివరిస్తుంది. దానినిబట్టి చేలకు కావలసిన నీరు, వెల్తురు, ఎరువులు వగైరా అన్నిటినీ మనం సప్లయి చేయాలి. ఈ విధమైన సమాచారాన్ని దూర ప్రాంతాల నుంచి కూడా సేకరించి కేంద్రానికి అందజేసేటందుకుగాను 40 రకాల యంత్ర పరికరాలను డిజైను చేస్తున్నారు. వాటిలో కొన్ని అప్పుడే వ్యవసాయ రంగంలో ఉపయోగింపబడుతున్నాయి కూడ.

—పెర్గీ వెర్పిన్

5వ ఉక్కు కర్మాగారం విశాఖపట్టణంలో నెలకొల్పే సమస్య

భారత ప్రధానికి కామ్రేడ్ నచ్చ చెప్పినట్లు ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, నవంబరు 10

5వ ఉక్కు కర్మాగార స్థల నిర్ణయము విషయములో ఆంగ్లో - అమెరికన్ కన్సోర్షియం చేసిన సూచనలను ప్రస్తావించి, ఈ కర్మాగారాన్ని విశాఖపట్టణములోనే ఏర్పరచవలసిన అవసరాన్ని గూర్చి కామ్ రాజ్ ప్రధాన మంత్రికి నచ్చ చెప్పాడని ముఖ్యమంత్రి పత్రికా విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

కర్మాగార స్థల నిర్ణయముపై ఏమైనా కొత్త పరిశీలనలు జరుగుతున్నాయా అన్న ప్రశ్నకు సమాధానము చెబుతూ అటువంటిది జరుగుతున్నట్లు తమకు తెలియదన్నారు.

ఇనుము ఖనిజం ఉత్పత్తి

ఆగస్టునెల వివరాలు

న్యూఢిల్లీ, నవం 10

గత ఆగస్టు నెలలో దేశములో గోవాతోసహా వివిధ ప్రాంతాలలో ఇనుము ఖనిజం 1,825,000 టన్నులు ఉత్పత్తి అయినట్లు భారత గనులశాఖ సమకూర్చిన సమాచారం బట్టి తెలుస్తున్నది.

దీంతోకూడా కలిపి ఈయేడు జనవరి నుంచి ఆగస్టువరకు దేశములో మొత్తం 15,004,000 టన్నులు ఇనుము ఖనిజం ఉత్పత్తిఅయింది. కిందటేడు ఇదేకాలములో ఉత్పత్తి అయిన దానికన్న ఇది సుమారు 10 వంతులు అధికం.

ఈయేడు ఆగస్టు నెలలో అన్నిటిలోకీ ఒరిస్సాలో ఇనుము ఖనిజం అధికంగా ఉత్పత్తి అయింది. యిక్కడ 524,000 టన్నులు ఇనుము ఖనిజం తయారయింది. 454,000 టన్నులు ఉత్పత్తిచేసి గోవా ద్వితీయ స్థానం పొందింది. బీహారు, మయూరు, మధ్య ప్రదేశ్ వరుసగా తరువాత స్థానాలను అక్రమిస్తాయి. ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ మూడింటిలోనూ కలిపి 28వేల టన్నులు ఇనుము ఖనిజం ఉత్పత్తి అయింది.

"జైమజ్దూర్"

కార్మికమంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి కొత్తనినాదం

హైదరాబాదు, నవం 10

దేశరక్షణ కృషిలో కార్మికులపాత్రకూడా అత్యంత ప్రధానమైనదని వారుకష్టించి పనిచేయాలని పేరు రాష్ట్ర సమాచార, కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి విజ్ఞప్తి చేశారు.

"జై జవాన్, జైకిసాన్, లాగానే నాదు "జైమజ్‌దూర్" అనే నినాదాన్ని యిస్తున్నానని మంత్రి ప్రకటించారు.

భద్రత్‌నగర్‌లోని ఒక పూజామందిరములో ఈమధ్యజరిగిన ఒక బహిరంగ సభలో శ్రీ బి. వి. గురుమూర్తి ప్రసంగించారు. శ్రీ పోతరాజు సాహసం మన అంధ్రులలో నూతనోత్తేజాన్ని కలిగించిందని, కార్మికులు కూడా ధనికుల మాదిరిగానే బంగారు బాండ్లలో తమ బంగారాన్ని మదుపు పెట్టాలని మంత్రి కోరారు.

ఆ తరువాత డిప్యూటీ మేయర్ శ్రీ రహ్మత్ అలీఖాన్ ప్రసంగిస్తూ హైదరాబాదులో ప్రజలు చూపిన మత సామరస్యాన్ని ప్రశంసించారు-కార్మిక నాయకులు శ్రీయుతులు జి, వెంకటస్వామి, టి. అంజయ్య(శాసనసభ్యులు) బి. యమ్. రాజ్ (కౌన్సిలర్) టి. యమ్. ఖాన్ తదితరులుకూడా ఉపన్యసించారు. దేవాలయ కమిటీ కార్యదర్శి శ్రీ భీమ్‌సేన్ వందన సమర్పణం చేశారు.

... -o-

కార్తిక స్నానాలు, పూజలు

దేశవ్యాప్తంగా లక్షలాది ప్రజలచే నిర్వహణ

న్యూఢిల్లీ, నవంబరు 10

గంగానదిలోను భారతదేశములోని యితర ప్రధాన నదులలోను కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్షలాది ప్రజలు స్నానాదికముల జరిపారు.

నిక్కులు నిన్న గురునానక్ జయంతిని జరుపుకున్నారు- హరిద్వారంలోని హరికి పౌరిఘాట్‌లో చలి లెక్కచేయకుండా రెండు లక్షల ప్రజలు స్నానాల చేశారు. వారావు రెండు లక్షలమంది వారణాసిలోను, 50 వేలమంది అలహాబాదులోని సంగములోను స్నానాల చేశారు. బులంద్ షహర్‌లోను రెండు లక్షల మంది గంగాస్నానాల చేశారు. అగ్రా ఢిల్లీలో కొన్నివేలమంది యమునా నదిలో స్నానాల చేశారు.

రాష్ట్రావసరాలకు తగినన్ని పంపు సెట్లు, మరనాగళ్ళు

సప్లయికి కేంద్రం అంగీకరించినట్లు ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, నవంబరు 10

వ్యవసాయోత్పత్తులను పెంచుటకు విలుగా, డీసెల్ ఇంజన్‌లు, విద్యుత్ పంపుసెట్లు, బోరింగు యంత్రాలు మరనాగళ్ళు అధికముగా మనరాష్ట్రానికి కేటాయించనున్నారు.

ఢిల్లీనుండి రాగానే రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్రికల వారితో ముచ్చటిస్తూ, పశ్చిమరాష్ట్రానికి అవసరమైనన్ని పంపుసెట్లను ఇస్తారని చెప్పారు. ఐదు అశ్వశక్తిగల ఇంజన్‌లను నూరింట 50 వంతులు సబ్సిడీ ఇచ్చే పద్ధతిమీద రాష్ట్రానికి సప్లయి చేస్తారు. ఇంతకన్న పెద్ద ఇంజన్‌లకు తక్కువ సబ్సిడీ లభిస్తుంది. మే మే రాష్ట్రానికి ఎన్ని ఇంజన్‌లు, పంపుసెట్లు కావాలో వెంటనే తెలియచేయుమని కేంద్ర ప్రభుత్వముకోరింది.

మన రాష్ట్రానికి 4 లేక 5 బోరింగు యంత్రాలు లభించవచ్చునని, జపాన్ నుండి మరనాగళ్లు కూడా లభించవచ్చునని ముఖ్యమంత్రి చెప్పారు.

దేశములోని పలు ప్రాంతాలలో కరువు పరిస్థితులు ఏర్పడ్డంవల్ల, యీ పరిస్థితిని పరిష్కరించుటకు రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చుచేసే సొమ్ము లో సగభాగాన్ని కేంద్రము సబ్సిడీగా ఇవ్వ నిశ్చయించినట్లుకూడా ముఖ్యమంత్రి చెప్పారు.

మన రాష్ట్ర బడ్జెటులో కరువు పనులకు కేటాయించిన 75 లక్షల రూపాయలకు మించి మనము ఖర్చు చేసేట్లయితే, ఆ అదనపు ఖర్చులో సగము మనకు కేంద్రమునుండి సబ్సిడీగా లభిస్తుంది

రాష్ట్రములోని కరువు పరిస్థితిని గూర్చి కేంద్ర ప్రభుత్వానికి వచ్చే విధముగా చెప్పగలగానని, ముఖ్యమంత్రి అన్నారు. దెల్లా ప్రాంతాలలో అనుకున్న దానికన్న పంట అధికముగా పండే అవకాశాలున్నాయని, పంటకారు చీకటిలో శాంతి రేఖవలె తమకు గోచరిస్తున్నదని అన్నారు. ఇక రాష్ట్రములో పాలిక్ చేసిన బియ్యము సప్లయి చేయబడవనికూడా వీరు వెల్లడించారు.

.....

శ్రీమతి విజయలక్ష్మి పండిత్

లండన్, నవంబరు 10

ప్రధాని లాల్ బహద్దర్ శాస్త్రి ప్రత్యేక దూతగా హాలెండ్ జర్మనీలకు వెళ్ళుతూ శ్రీమతి విజయలక్ష్మి పండిత్ నిన్న యిక్కడికి వచ్చారు.

ఇండొనీషియా ద్రవ్యమారకం రేటుతగ్గుదల

చైనా వ్యాపారులు సొమ్మును వెలికి తరలించే ప్రయత్నఫలితం

జకార్తా, నవంబరు 10

ఇండొనీషియాలో ఉన్న 15 లక్షల చైనీయులలో అత్యధిక సంఖ్యాకులు వ్యాపారస్తులు, దేశములోని అనిశ్చిత పరిస్థితి దృష్ట్యా, తమ లాభాలను వెలికి తరలించాలని వీరు ప్రయత్నించటము వల్ల ఇండొనీషియా ద్రవ్యమారకము రేటు తగ్గిపోయింది.

అధికార రేటు ఒక డాలరుకు 5 వేలరు ప్యాలు; కాని ఇపుడు అచరణలో ఉన్న అనధికార రేటు 20 వేలరుప్యాలకు పెరిగింది. ఇంతకు పూర్వమెన్నడూ ఈ రేటు అమలులో లేదు.

ఇందువల్ల వ్యాపారంమందగించింది. 1968 లో పలు చైనీయులుమనగలిగిన స్థితి ఈ దేశంలో ఉండదేమోనన్న భయముతో, చైనా వ్యాపారులు తమ సొమ్మును జాగ్రత్త చేసుకోవాలని కావలసియడుతున్నారు ఇండొనీషియా వ్యాపారంలో నూరింట 80 వంతులు చైనా వ్యాపారుల చేతిలోనే ఉన్నది.

ఏకపక్షంగా రొడీషియా స్వాతంత్ర్యం ప్రకటించే ప్రయత్నం

పాలిస్‌బరీ, నవం10

రానున్న కొద్దిరోజుల్లో రొడీషియా తెల్ల జాతీయుల మంత్రివర్గం ఏకపక్షముగా స్వాతంత్ర్యం ప్రకటించుటకే అవకాశమున్నదని ఇచ్చట పరిశీలకులు భావిస్తున్నారు. సంప్రదింపులు ఇచ్చగించటం లేదని ఇయాన్ స్మిత్ బ్రిటిష్ ప్రధాని విల్సనుకు తెలియజేశారు. ఈ పరిస్థితుల్లో స్వాతంత్ర్యం ప్రకటించడం తప్పదని పరిశీలకులంటున్నారు.

.....

రైలు ఢీకొని నలుగురి మృతి

అయిదుగురికి గాయాలు

పాట్నా, నవంబరు 10

తూర్పు రైల్వేపై దెహరీ, బైరంగ్వాల్ మధ్య కొందరు ప్రయాణికులు రైలుబండి క్రిందికి రావడంతో నలుగురు చనిపోయారు. అయిదుగురు గాయపడినారు. వీరు రైలు బండిని దాటుతుండగా ఈ ప్రమాదం జరిగింది. రైలుబండి ప్రయివరుగూడా తీవ్రంగా గాయపడినారు.

ప్రకటన

ది కామారెడ్డి కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి

Regd. No. T. J. 237

లీవ, సర్వసభ్య మహాసభ

ఇందుమూలమున తెలియ జేయడ మేమనగా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి కామారెడ్డి యొక్క సర్వసభ్య మహాసభ తేది-15-11-65 సోమవారము సాయంత్రం 3 గంటలకు కామారెడ్డి ధర్మశాలావరణలో శ్రీ పి. మధుసూదన్ రెడ్డిగారి అధ్యక్షతన జరుపనిశ్చయింప బడినది.

కావున కాము సభలోము సభకు విచ్చేసి సభను జయప్రదము గావింప గోరుచున్నాము.

నోటు - ప్రతిసభ్యుడు తనకు ముట్టిన ప్రకటనపత్రము తీసుకరాకతేను. ఇట్టి పత్రము ఉన్నవారికే మహాసభలో ప్రవేశ అనుమతి లభించును.

కామారెడ్డి

ఇట్లు
కార్యదర్శి
యం. ఏ. ఖాలిక్

11వ అఖిల భారత చేతికళల సప్తాహం

నవంబర్ 6 తేదీనుండి 13 తేదీవరకు

ప్రతిరోజు ఉ॥ 10.00 నుండి రాత్రి 8.00 గం.

* అన్ని చేతయారీలపైన 10 శాతం తగ్గింపు.
* పాత స్టాక్‌పైన ప్రత్యేక తగ్గింపు అమ్మకం.
* వృత్తి పనివారలచే ప్రయోగము.

గవర్నమెంట్ హ్యాండి క్రాఫ్టు ఎంపోరియం,

గన్‌ఫౌండ్రి, హైదరాబాద్-అం.ప్ర.

మీ దంతములు తెల్లగాను మరియు చిగుళ్ళు ఆరోగ్యవంతముగాను వుండుటకు

బైద్యనాథ్

ఎరుపురంగు పండ్లపొడినే వాడండి

బైద్యనాథ్ ఆయుర్వేద్ ప్రయివేట్ లి.



డైమండ్ టాక్సీ-ఆటోరిక్షా ఫేర్ మీటరు

ఏ ప్రాంతాలకు ఆ ప్రాంతాల రేట్లను ఏర్పాటుచేసి మీటర్లు విక్రయించబడును

ఆటోఫిన్ లిమిటెడ్

8573, రాష్ట్రపతిరోడ్, ఫోన్: 72455, సికింద్రాబాద్

అమ్మకం తర్వాత సర్వీసు గ్యారంటీ

16వ సంయుక్త వారం

బి. ఆర్. ఫిల్మ్స్ వారి చిత్ర

పక్త

బసంత్ — జయంతి

హైదరాబాద్ — సికింద్రాబాద్

ఆటలు: 2-00, 6-00, 9-45.

మరియు సాదియా - భారంగాబాద్

లిబర్టీ — సింధ్

నాందేడ్ — లాతూర్

మూవీస్ (ప్రవేట్ లిమిటెడ్) లిమిటెడ్

నేడే చూడండి:

అశోక్ — ప్యారడైజ్

హైదరాబాద్ — సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు

మోహన్ - నిజామాబాద్

నేటి రాత్రి

ఈ సంవత్సరపు అత్యుత్తమ సోవ్యరస చిత్రం

ఎస్. వి. ప్రొడక్షన్స్:

శ్రీమాన్ ఫంతూష్

తారలు: కిషోర్ కుమార్, కుమ్ కుమ్, అనూప్ కుమార్, శివరాజ్, మోహన్ ఛోటి, అశాలత, జేబీ యాస్మిన్, హరీష్, ఛటోపాధ్యాయ.

దర్శకత్వం: శాంతిలాల్ సోని.

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్.

ప్యాలెస్ — మినర్వా

హైదరాబాద్ — సికింద్రాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

-మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్

నాడియాజిల్లా గ్రామంపై పాక్ దళాల కాల్పులు

కలకత్తా, నవంబరు 10

నాడియా జిల్లాలోని సరిహద్దు గ్రామం నఫర్ చంద్రపురంపై తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ దళం వారు కాల్పులు జరిపారు. భారత పోలీసు ఎదురు కాల్పులు జరిపింది. పాక్ కాల్పులవల్ల ఎట్టినష్టం కలుగలేదు.

అత్యుత్తమ వినోదాత్మక చిత్రం

కలర్ మూవీస్:

లుటేరా

(ఈస్ట్‌మన్ కలర్)

దర్శకత్వం: హర్ దేవ్

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

తా: పృథ్వీరాజ్, దారాసింగ్, నిమి, హెలెన్, మారుతి, కాంచన్, జీవన్.

ప్రభాత్ — కృష్ణ

హైదరాబాద్ — గుల్బర్గా

నటరాజ్ - సికింద్రాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

సికింద్రాబాద్ నటరాజ్‌లో తుది 2వ వారంకు పొడిగించనైనది.

2వ వారం

"ఎన్నడూ చిత్రీకరించిన గొప్ప రహస్యం"

ప్యానిక్ ఇన్ బాంగ్‌కాక్

(టెక్నికలర్ - ఫాక్స్‌స్కోప్)

(O. S. S. 117)

(పరోక్షులకు మాత్రమే)

తా: పైర్ ఎంజెలి, టెర్విన్ మాథ్యూస్, రాబర్టు హోసెన్.

నౌరంగ్ - హైదరాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

-విజయ రిలీజ్

4వ సంయుక్త వారం

సంపూర్ణ రాష్ట్రీయమైన అద్భుతమైన సాంఘిక కథా సంవిధానంతో ఉన్నత స్థాయి కళాఖండం.

ప్రసాద్ ప్రొడక్షన్స్:

* ఇల్లాలు *

(కలర్ బ్లాక్ & వైట్)

దర్శకత్వం, ఎడిటింగ్: ఎ. సంజీవ్‌రావు — సంగీతం: కె. వి. మహదేవన్ — పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాద్

కథ, సంభాషణలు: ముళ్ళపూడి వెంకటరమణ

తా: ప్రధాన భూమిక పోషించిన మాతన నటుడు కె. వి. నాగేశ్వరరావు, అపూర్వ కల్పిష్ట పాత్రను నటించిన నర్తనశాల గీతాంజలి, ప్రభాకర రెడ్డి, చలం, రామకృష్ణ, చదలవాడ, అల్లురామలింగయ్య, వానంతి, నిర్మల మున్నగువారు.

కమల్ - హైదరాబాద్ — రాజేశ్వర్ - సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

2వ వారం శ్రీ నివాస్ — వరంగల్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్



హైదరాబాద్ - ఎ

గురువారం నవంబర్ 11

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, 6-40 అం-వా. 6-45 భక్తిరంజని, (విజయవాడనుండి రిలే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రాంజలి (విజయవాడ నుండి రిలే). 7-30 టి, ఎస్, రాజరత్నం విశ్వ: నాదస్వరము, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 సంకీర్తనము, 8-30విజయవాడ వలె, 9-00 ప్రసార సమాప్తి.

11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-05 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికులకార్యక్రమం 1-00 స్త్రీలకు, 1-30అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సుంగం సంగీత: 2-10 ఉ-వా, 2-30 నివారుతిలు వా సార్నాయక్, 2-30 ప్రసారసమాప్తి.

సా: 5-30స్థానిక వార్తలు, 5-35 గ్రామీణులకు, 6-00 అం-వా, 6-05 పద్యపఠనము, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుశాంతం, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె-వా, 7-15 దీక్షధరలు, 7-30 చతురంగం, (విజయవాడ నుండి రిలే), 7-45 రాగం, తానం, పల్లవి: బుర్రి లక్ష్మీనాయుడు, ఎమ్. కేశవరావు: వయొలిన్, వి. ఎస్. లక్ష్మీనారాయణ్: మృదంగం, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-45 డి. ఆర్. పార్వతీకర్: వీణ, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత రూపక కార్యక్రమము, 10-00 హీరాబాయి బరోడేకర్, 10-10 ఆంగ్లంలో వసంగము 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (8355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 భక్తి సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎవలె, 9.00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

11-45 హైదరాబాదు ఎ వలె, 12-05 ప్రసార సమాప్తి.

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 వీణ: నిలయ విద్యాంసుడు, 1-30 హైదరాబాదు ఎ వలె, 2-10 వీణ: నిలయ విద్వాంసుడు, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా:5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 8-30 వాద్య సంగీతము, 8-55 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఆంగ్లంలో, 9 30 హైదరాబాదుఎవలె 10-00 ఎస్. గోపాలరత్నం, 10-10 హైదరాబాదు ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

17వ వారం

నేడే చూడండి!

దీపక్ - హైదరాబాద్

ఆటలు: 2-00, 5-30, 9-00

క్రొత్త పరిస్థితి దృష్ట్యా, క్రొత్త వైఖరి

అలవర్చుకోవాలని శ్రీమతి ఇందిరాగాంధీ ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబరు 10

పాకిస్తానీ దురాక్రమణ ఫలితంగా ఏర్పడిన అత్యవసర పరిస్థితిని దేశ ప్రజలు తట్టుకోడానికి మానసికంగా వారిని సంసిద్ధులను చేయవలసిన అవసరం ఎంతైనా వున్నదని కేంద్ర సమాచార రేడియో మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఆకాశవాణి కేంద్రాల డైరెక్టర్ల సమావేశాన్ని ఇక్కడ ప్రారంభిస్తూ ఉద్బోధించారు. అట్టి మానసిక వాతావరణాన్ని సృష్టించే బాధ్యత ప్రచార సంస్థలమీదే వున్నదన్నారు. ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రచారక సంస్థల పాత్ర కేవలం ప్రచారంచేయడం ఒక్కటే కాదనీ, ప్రభుత్వ ఉద్దేశాలను ప్రజలకు తెలియచెప్పి, ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వం తెలుసుకుని ప్రభుత్వం-ప్రజలమధ్య ఒక వారధిలాగ వ్యవహరించాలన్నారు.

ప్రధాన మంత్రి దేశ ప్రజల ముందు పెట్టిన క్రొత్త కార్యక్రమం గురించి ప్రస్తావిస్తూ ఆహార రంగంలో స్వయం సమృద్ధిని సాధించటానికి చిన్న మొత్తాల పొదుపు ఉద్యమాన్ని తీవ్రతరం చేయడానికి, జాతీయ సమైక్యతను సాధించటానికి ఆకాశవాణి కేంద్రాల డైరెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ ఆమె చెప్పారు.

ప్రజలలో అమితోత్సాహం పెల్లుబికినదనీ, మినహాయింపులు లేకుండా కష్టసుఖాలు అందరూ పంచుకునే పథంలో ఎట్టి త్యాగాలు చెయ్యడానికైనా ప్రభుత్వంఅప్పగించినపనినైనా నిర్వహించటానికైనా ప్రజలు సంసిద్ధంగా వున్నారని, వివాదాలు లేవదీయడం తేలికేగాని వాటిని ఆచరణలో పెట్టడం కష్టమని ఈ సత్యాన్ని అందరూ గుర్తించుకుని వ్యవహరించాలనీ ఆమె ఉద్బోధించారు.

ప్రభుత్వ ప్రచారక సంస్థలన్నీ ముఖ్యంగా ఆకాశవాణి ప్రజలు సంసిద్ధులు కావడానికి అనువైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగులు పని అశ్రద్ధగా ఎందుకు తయారైందని పరిశీలించే మనస్తత్వాన్ని విడనాడి ఆ పని చేయడానికి మార్గాన్ని అన్వేషించే తత్వం అలవర్చుకోవాలని శ్రీమతి గాంధీ చెప్పారు. ఈ అత్యవసర పరిస్థితిలో మామూలుగా సాధ్యంకాని అనేక బాధ్యతలను కడు ప్రశంసనీయంగా నిర్వహించడం జరిగినదనీ, రానున్న సంఘటనలను ఊహించి అందుకు తగిన కార్యక్రమాలను రూపొందించుకోవాలని ఆమె హితవు గరిపారు.

ప్రచార సంస్థల పాత్ర

ప్రభుత్వ కార్యక్రమాలను ప్రచారం చేయడమొక్కటే ఈ సంస్థల పాత్రనీ, తమ మంత్రిత్వశాఖ భావిస్తూ వచ్చినదనీ, ప్రభుత్వ ఉద్దేశ్యాలను ప్రజలకు వివరించి జరుపుకోవడం వారధులవలె వ్యవహరించాలనీ, ప్రజలలో భావ విప్లవం తీసుకురావడానికి కృషి చేయాలని శ్రీమతి గాంధీ సూచించారు, గడ్డుకాలం ముందున్నదనీ, ఆ పరిస్థితిని తట్టుకోవడానికి యావద్భారత జాతిని సంసిద్ధంచేయడానికి కృషి ఇప్పటినుంచే ప్రారంభించాలన్నారు. జాతి, మతకుల, భాషా తత్వాలు తలెత్తకుండా ప్రజలందరిమధ్యా సహకార సామరస్యాలతో దేశరక్షణకూ, పురోభివృద్ధికీ కృషి కొనసాగాలని, ప్రజల మనస్తత్వాన్ని గ్రహించి వారిని సరియైన పంథాలోకి ఆకాశవాణి తన కార్యక్రమాల ద్వారా తీర్చిదిద్దాలని కూడా శ్రీమతి గాంధీ సూచించారు. ప్రభుత్వ ప్రచారక సంస్థలన్నీ ఒకే లక్ష్యం కలిగివున్నందున సహకార సమన్వయాలతో అవి కృషిచేయాలన్నారు.

ఆకాశవాణి ప్రసారాలను అన్ని రాష్ట్రాల ప్రజల ప్రశంసలను పొందినందుకు తాము సంతోషిస్తున్నామనీ, అంతకంటె ప్రశంసనీయంగా ప్రజలకు సేవచెయ్యడానికి శక్తివంచనలేకుండా కృషి జరగాలనీ ఆమె చెప్పారు.

ఉజ్జయినిలో లక్షమంది తీర్థయాత్రికులు

ఉజ్జయిన్, నవంబరు 10

కార్తీక పౌర్ణమి సందర్భములో లక్షమంది తీర్థయాత్రికులు క్షిప్రానదీ జలాలలో స్నానం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ పొదుపు పథకము

500 రూ. లకు ఆ పైబడి ఆదాయం వచ్చేవారందరికీ వర్తిస్తుందని ఆర్థిక మంత్రి వివరణ

హైదరాబాదు, నవంబరు 10

తాము రూపొందించిన పొదుపు పథకానికి, డిసెంబరులో భారత ప్రధాని పారంభోత్సవం జరుపుతారని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ చెన్నారెడ్డి పత్రికా విలేఖరులకు చెప్పారు.

ఈ పథకం రాష్ట్రంలోని అన్ని వర్గాలవారికీ వర్తిస్తుందని చెప్పారు. నెలకు 500 లు అంతకులోపు ఆదాయం తెచ్చుకొనేవారు మాత్రం ఈ పథకం క్రిందకురారు. 500 నుండి వెయ్యి రూపాయల నెల వేతనంపొందేవారు తమ వేతనంలో నూరింట 5 వంతులూ, 1000-1500 వేతనం పొందేవారు నూరింట 7.5 వంతులూ 1500 కు పైగా సంపాదించేవారు నూరింట పదివంతులూ, విధిగా ఈపథకము క్రింద నిల్వ చేయాల్సి ఉంటుంది. ఈసొమ్మును, వేతనము ఇచ్చే దగ్గరే పట్టేస్తారు.

సేల్సుటాక్సు చెల్లించేవారు, కాంట్రాక్టర్లూ ఈపథకము క్రిందకువస్తారు రైతులను కూడా దీని క్రిందకు తెచ్చే మార్గాన్ని యోచించుటకు ఒక కమిటీని వేశామని మంత్రి చెప్పారు. పొదుపు చేయవలసిన పరిమితిని రైతు చెల్లించే భూమి పన్నుపై నిర్ణయించాలా, లేక పండించిన పంటపై నిర్ణయించాలా అని తాము చర్చిస్తున్నట్లు శ్రీ చెన్నారెడ్డి చెప్పారు.

ఇంతవరకూ అమలులోనికి వచ్చిన పొదుపు పథకాలవల్ల సేకరించబడిన సొమ్ములో, రెండు వంతులు రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్నదనీ, ఒక వంతు కేంద్రానికి చెందుతున్నదనీ, ఈనూతన పథకమువల్ల వసూలయ్యే సొమ్ము అంతా రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుందని ఆర్థికమంత్రి వివరించారు.

ఫ్యాక్టరీ కార్మికులు ఒక్క రోజు వేతనాన్ని పొదుపు చేయవలసి ఉంటుందనీ, కార్మికులిచ్చినంత సొమ్ము ను ఫ్యాక్టరీకూడా ఇవ్వవలసి ఉంటుందని అన్నారు.

ఈపథకము క్రింద వసూలు చేయబడిన సొమ్మును, ఐదు సంవత్సరాలకు తిరిగిఇస్తారు.

ఈ పథకము క్రింద ఆశించినంత సొమ్ము వసూలయితే, ప్రభుత్వము అప్పులు తీసివేసే పరిమితి, ప్రజలమీద పడే పన్నుల భారము తగ్గుతుందని మంత్రి చెప్పారు. ఈసొమ్మును జాగ్రత్త పరాక్షా నిర్వహణకు వినియోగిస్తారు.

మంత్రిగారు ఈ మధ్యనే విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో పర్యటించి వచ్చారు.

ఈ రెండు జిల్లాలలోనూ వర్షంలేక కరవు, పరిస్థితులు బాగా దెబ్బతిన్నాయని మంత్రి చెప్పారు.

హరిజన కార్మిక కేంద్రాలలో చౌకధరల దుకాణాలు

కేంద్ర ప్రభుత్వం చట్టం చేయనున్నట్లు సూచన

న్యూఢిల్లీ, నవంబరు 10

మూడువందలకు పైబడినసంఖ్యలో కార్మికులు పనిచేస్తున్న కర్మాగారాలు అన్నీ కార్మికులకొరకు చౌకధరల దుకాణాలను ఏర్పరచాలని కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని చేయనున్నట్లు సూచించింది.

మూడువందలకు తక్కువసంఖ్యలో కార్మికులున్న కర్మాగారాల యజమానులు తమకు ఇష్టమైతేనే ఇట్టి చౌకధరల దుకాణాలను ఏర్పరచవచ్చు.

చట్టం వచ్చి, అమలు జరిగేలోగా కార్మికుల ఉపయోగానికి, వినియోగదారుల సహకార సంఘాలకు ఏర్పరచవచ్చని కేంద్రం సూచించింది.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్, కార్యాలయం

టెండర్ నోటీసు

నం: 1420/EW7 — తేది: 9-11-1965

దిగువ నుదహరించిన పనులకు, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాదు డివిజన్, డ్రయినేజ్ డివిజన్ మరియు సికింద్రాబాదు డివిజన్ రిజిష్టరయిన కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు స్వరూపం	కంట్రాక్టు పైకం	ధరావతు పైకం 2½%	పూర్తి చేయవలసిన గడువు	టెండరు డాక్యుమెంట్ ఖరీదు	ఖరీదుతో టెండర్ డాక్యుమెంట్లు కొనుటకు దరఖాస్తు పంపవలసిన ఆఖరు తేది	టెండర్ డాక్యుమెంట్లు యిచ్చేతేది
1	2	3	4	5	6	7	8	9
			రు.	రు.		రు.		
1.	ఎస్. ఎ. అయ్యంగార్ భవనంనుండి టెండర్ ఘాస్టురోడ్ వరకు అస్ఫాల్టు రోడ్ వేయుట.	K-2	4,808-00	120-00	1 నెల	5/-	12-11-1965	16-11-1965
2.	సీతాఫల్‌మండిలో ప్రభుత్వ స్కూల్ నుండి (బస్ టర్నింగ్ పాయింటు) స్టేషన్ రోడ్‌కు రోడ్ బెడల్పుచేయుట.	,,	8,880-00	85-00	,,	,,	,,	,,
3.	నల్లగుట్ట మసీదునుండి ప్లాట్ నెం. 16 వరకు రోడ్‌కు అస్ఫాల్టు రి-కార్పెటింగ్ చేయుట.	,,	4,800-00	120-00		,,	,,	,,
4.	అంబర్‌పేట్ మెయిన్ రోడ్డులోరోడ్ నుండి సత్యనారాయణ దేవాలయం వరకు రోడ్‌కు అస్ఫాల్టు రి-కార్పెటింగ్ చేయుట.	,,	4,257-00	107-00	,,	,,		
5.	కోటయ్య, సయ్యద్ అబ్దుల్లా వీధిలోని రోడ్లకు అస్ఫాల్టు రి-కార్పెటింగ్ చేయుట.	,,	18,850-00	884-00	,,	,,	,,	,,
6.	శివాజీనగర్‌లో ప్రస్తుతంవున్న అస్ఫాల్టురోడ్‌కు అస్ఫాల్టు రి-కార్పెటింగ్ చేయుట.	,,	3,885-00	85-00	,,	,,	,,	,,
7.	,, ,,	,,	4,849-00	121-00	,,	,,	,,	,,
8.	సికింద్రాబాద్‌లో మసీదునుండిగూరుపీ వీధివరకు ప్రస్తుతంవున్న అస్ఫాల్టురోడ్‌కు అస్ఫాల్టు రి-కార్పెటింగ్ చేయుట.	,,	4,455-00	112-00	,,	,,	,,	,,
9.	న్యూబోయ్‌గూడలో డాక్టర్ సంజీవయ్య ఇంటినుండిగల రోడ్‌కు 1½' మందం అస్ఫాల్టు రి-కార్పెటింగ్ చేయుట.	,,	4,680-00	116-00	,,	,,	,,	,,
10.	శివాజీనగర్‌లో ప్రస్తుతంవున్న అస్ఫాల్టురోడ్‌కు 1½' మందం అస్ఫాల్టు రి-కార్పెటింగ్ చేయుట.	,,	4,290-00	108-00	,,	,,	,,	,,
11.	అదయ్యనగర్ ప్రవేశంనుండి కింగ్స్‌వే క్రాస్ రోడ్ వరకు ప్రస్తుతంవున్న రోడ్‌కు 1½' మందం అస్ఫాల్టు రి-కార్పెటింగ్ చేయుట.	,,	4,700-00	118-00	,,	,,	,,	,,
12.	బేగంపేట మీట్‌లో అల్లాఉద్దీన్‌రోడ్ కాయ్‌లాల్ బిల్డింగ్స్‌ద్వారా ప్రస్తుతంవున్న అస్ఫాల్టురోడ్‌కు 1½' మందం అస్ఫాల్టు రి-కార్పెటింగ్.	,,	4,380-00	110-00	,,	,,	,,	,,
13.	కాచిగూడ స్మశానవాటిక రోడ్ నుండి, అన్నం విశ్వనాథం కాంపౌండ్ వీధిద్వారా కాచిగూడ బస్ రోడ్‌కు ప్రస్తుతంవున్న అస్ఫాల్టు పర్పేస్‌కు 1½' మందం అస్ఫాల్టు రి-కార్పెటింగ్ చేయుట.	,,	4,810-00	120-00	,,	,,	,,	,,
14.	మైలార్‌గూడనుండి రైల్వే క్రాసింగ్‌కు రోడ్ల మెటలింగ్.	,,	2,918-00	73-00	,,	,,	,,	,,
15.	ఎలిఫెంట్ బిల్డింగ్ మూసాతాల పడమర వైపులో రోడ్ విస్తరణ చేయుట.	,,	3,290-00	83-00	,,	,,	,,	,,

(1) హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్, అడిషనల్ కమీషనర్ తరపున అడిషనల్ సిటీ ఇంజినీర్‌చే 18-11-1965 సా: 3-00 గం: వరకు టెండర్లు స్వీకరించి అట్టిచాటిని అదేరోజు సాయంత్రం 4-0 గం: తెరువబడును.

(2) షెడ్యూల్లతో టెండర్ డాక్యుమెంట్లు యీ కార్యాలయంనుండి 16-11-1965 సా: 3-00 నుండి 5-00 గం. మధ్యన పైన పేర్కొన్న 7 వ కాలంలోని పైకం చెల్లించి పొందవచ్చును. అట్టి పైకమును హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ ట్రెజరీలో పైన పేర్కొన్న 8 వ కాలంలో లేదీన చెల్లించవలెను. ఏ పరిస్థితులలోను యీ పైకం వాపసు ఇవ్వబడదు.

(3) ధరావతు పైకం సికింద్రాబాద్ డివిజన్, మున్సిపల్ ట్రెజరీలో నగదు చెల్లించి అట్టి వివరమును టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొనవలెను.

(4) ఇంతకుముందు పంపించనిపెండల ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్‌ను టెండర్‌తో జతపరచవలెను.

(5) పని మధ్యను డిటెయిల్డు స్టాండర్డు స్పెసిఫికేషన్ల ప్రకారం నిర్వహించాలి.

(6) ఏ కారణం చూపక ఏ టెండరయిన లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ - సికింద్రాబాద్ - డివిజన్, అడిషనల్ కమీషనర్ లేక మంజూరీచేయు అధికారికి హక్కు గలదు.

(వహీద్ అహమ్మద్)

అడిషనల్ కమీషనర్ తరపున

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్.

అమ్మేరాజ్ బజారులో సుందర్ వాచవాలయానికి రాష్ట్ర సమాచార రవాణా శాఖమంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి 7వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. నగర మేయర్ శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

సింధు నదీజలాల ఒప్పందం ప్రకారం సొమ్ము చెల్లింపు

సరియయినదేనని పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని సమర్థన

న్యూఢిల్లీ, నవంబరు 10

పాకిస్తాన్ దురాక్రమణ జరిపినప్పటికీ, భారత ప్రభుత్వం సింధూ నదీ జలాల ఒప్పందానికట్టుబడి ఉండనిశ్చయించినదని భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ పార్లమెంటరీ పార్టీ సమావేశమ్లో చెప్పినట్లు తెలియవస్తున్నది.

పాకిస్తాన్ దురాక్రమణ జరిపింది కనుక భారత దేశము ఈ ఒప్పందము క్రింద చెల్లించవలసిన సొమ్ము చెల్లించవలసినదీ కాదని కొందరు సభ్యుల విమర్శలకు సమాధానం చెబుతూ, ఒప్పందపు ఉల్లంఘనకు పెనాలిటి విధించబడుతూందని వారి దృష్టికి తెచ్చినట్లు కూడా తెలిసింది.

సొమ్ము చెల్లించినందుకు ప్రభుత్వ చర్యను విమర్శించిన వారిలో రైల్వే శాఖ ఉపమంత్రి శ్రీ రాంసుభాగ్ సింగు కూడా ఉన్నారు.

భారత ప్రభుత్వము ఆ సొమ్మును రూపాయ కరెన్సీలో చెల్లించినదనీ పూర్వమే నిర్మించబడినట్లు ప్రధాని చెప్పారు. ఒప్పందం ప్రకారం చెల్లించవలసిన సొమ్మును చెల్లించకపోతే రాగల అంతర్జాతీయ ఇబ్బందులనుకూడా వీరు సమావేశములో ప్రస్తావించినట్లు తెలుస్తున్నది.

1970 వ సంవత్సరానికి సట్లెజ్, రావి, బియాస్ నదీ జలాలపై మనకు అధికారం వస్తుందని, తరువాత కాలంలో మనకు ఇష్టమయితేనే పాకిస్తాన్‌కు నీటిని అమ్మవచ్చని కూడా ప్రధాని వివరించారు.

ఒప్పందంలోని పెనాలిటీ సూత్రము పైనా ఇతర విషయాల మీదా వివరమైన నివేదికను తయారుచేయుమని ప్రధాని సాగునీటిపారుదల విద్యుత్ శాఖ మంత్రిని కోరారు.

ఈరోజు శ్రీ శాస్త్రి ప్రతిపక్ష నాయకులతో సంప్రదిస్తారు.

తర్వాత ఇది విదేశీమారక ద్రవ్యానికి మార్పిడిచేయబడుతుందని శ్రీ శాస్త్రి చెప్పారు. మనం చెల్లించిన సొమ్మును పాకిస్తాన్ కాలువల మరమ్మతులకే వినియోగించినట్లు ప్రపంచ బ్యాంకు విశ్వసించిందనికూడా ప్రధాని చెప్పారు.

పాకిస్తాన్ దురాక్రమణ తర్వాత కూడా సొమ్ము చెల్లించడం సబబేనని తాము భావిస్తున్నట్లు ప్రధాని చెప్పారు.

దురాక్రమణకు వినియోగించబడిన ఇచోగిల్ కాలువకూడా ఒప్పందానికి లోబడి ఉన్నదని ప్రధాని చెప్పారు.

హెక్టారుకు 40క్వింటాల్స్ ధాన్యము ఇచ్చిన గోధుమపైరుమధ్య రైతు రాం ప్రసాద్.

స్థానిక విస్తరణ కార్యోద్యోగిని అడగండే పొలంలో పనిచేయుచు రాం ప్రసాద్.

రైతూ ఒక యోధుడే

పొలంలో శ్రమించి 10 క్వింటాళ్ళు పండినచోట 40 క్వింటాలులు పండించిన రైతు-యుద్ధరంగంలోని సైనికుడికి ఏ మాత్రము తీసిపోడు.

అన్న ఆలోచనే మెరిసింది-రాం ప్రసాద్ పొలంలో ఒకగోధుమమొక్క కున్న 49 పిలకల్ని చూసినప్పుడు.

ఉత్తర ప్రదేశ్‌లోని అలిగఢ్ జిల్లాలోని లుట్పూర్ గ్రామరైతు రాం ప్రసాద్ తన గోధుమ పైరు వెనక దాగిన కథను వివరించసాగాడు.

కోతకు సిద్ధంగా వున్న అయిదున్నర అడుగులఎత్తు గోధుమ పైరు మధ్య నిల్చుని- "ప్యాకేజి కార్యక్రమ అధికారులు చెప్పినదానిని తుచతప్పక చేస్తాను నేను-" అన్నాడు రాం ప్రసాద్.

తనకృషిని వివరించ సాగాడు-

సెప్టెంబర్ అక్టోబరు మాసాలలో వారానికోసారి చొప్పున ఎనిమిదిసార్లు దున్నాడు- మూడవ దున్నకముతో పాటు హెక్టారుకు 150 కిలోలాల్స్ చొప్పున పశువుల పెంటను. చివరిదున్నకంతో 185కిలోల "మిక్చర్ నెం.2" అన్న (60 శాతం నత్రజని + 40 శాతం భాస్వరామ్లం) ఎరువుల మిశ్రమాన్ని వేశాడు- హెక్టారుకు ఇరవయి కిలోలచొప్పున గొర్రుతో విత్తాడు పాడుకు రెండు లేక మూడువిత్తనాలు చొప్పున జల్లాడు.

గత నవంబరు 22, డిసెంబరు 30 ఈసారి జనవరి 25, ఫిబ్రవరి 28, మార్చి 15 తారీకులలో- కానిసుండి పొలానికి నీరుపెట్టాడు- మొదటిసారి నీరు పెట్టినపుడు చేతిపారతో కలుపు మొక్కలు తీసివేశాడు, 62 కిలోల అమోనియం సల్ఫేటువేసి పై పాటు చేయించాడు రాంప్రసాద్- రెండవ సారి నీరు పెట్టినపుడు "సింగ్ హోండ్ హో"తో కలుపుతీయించాడు-

"ఇంతచేస్తే ఇదిగో ఈ పైరు పెరిగింది- హెక్టారుకు 40 క్వింటాల్స్ ధాన్యమూ 70 కిలోల గడ్డి దానివ్వనుంది- కోతలవగానే ఈ పొలంలో కూరలు వండిస్తాను- పొలానికి విరామం ఇవ్వను" అన్నాడు రాంప్రసాద్ తాయగూరల అమ్మకం వలన హెక్టారుకు 1200 రూపాయలు వస్తాయట

రాంప్రసాద్, పక్కనేవున్న పొలానికి తీసుకువెళ్ళాడు నన్ను- ఆ పైరూ అదే విధ-591 రకం గోధుమనే పైరు చేశాడు కాని అతడిపెరు మూడున్నర అడుగుల మొత్తెపుంది, ఒక్క మొక్కకూ కేవలం ఆరు పిలకలే వున్నాయి- ఇందుకు కారణం అరైతు ప్యాకేజి పద్ధతులను- గొర్రుతో విత్తడం, ఎరువులు వేయడంలాంటి వాటిని ఆచరించకపోవడమే ప్యాకేజి పద్ధతుల ననుసరిస్తే మరో రెండు వందల రూపాయలు మొక్కువ కర్చవుతుంది, కాని 1065 రూపాయలు మొక్కువ ఆదాయం వస్తుంది అని అవూరి పెద్ద రైతు వివరించారు-

(ఎఫ్- ఐ- యు-)

కొంటెపిల్లల కొరకు

ప్రభాత్

తయారీదారులు: ప్రభాత్ మ్యాచ్ ఫ్యాక్టరీ, జల్‌గాన్. (మహారాష్ట్ర)

జ్ఞాపకముంచుకోండి. జ్ఞాపకముంచుకోండి.

15-11-65 హైద్రాబాద్‌లో ఆఖరు ప్రదర్శనం

ఈ అవకాశాన్ని పోగొట్టుకోకండి

ప్రభాత్ సర్కస్

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైద్రాబాద్

రోజులు మాత్రమే

ప్రతి రోజు మాట్నీ ఆటలు: 6-30, 10-00

శని, ఆదివారం 8-00 గం. మ్యాట్నీ.

నేడే చూడండి! తరించండి!

శక్తి పారవశ్యంలో బలుకష్టాలను తృణప్రాయంగా గ్రహించిన భారతనారి పరమపవిత్రత చాటే మేటి చిత్రం

అంజలీదేవి సమర్పించు విన్నీ బ్రదర్స్‌వారి:

సతీ సక్కుబాయి

నాగ అంజలీదేవి, రంగారావు, శాంతారావు, సూర్యకాంతం, గుమ్మడి, రేలంగి, గిరిజ.

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య

సంగీతం: ఆదినారాయణరావు

సాగర్ హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30

అంజలి సికింద్రాబాద్ ఆటలు: 2-15, 6-00, 9-30

మరియు లక్ష్మి- వరంగల్

—వాణి రిలీజ్

Edited printed and published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd Golkonda printing Press, Hyderabad A.P.

మైసూరుకు మహిళల హాకీ ఛాంపియన్ షిప్

పూనా, నవంబర్ 10

ఇక్కడ జరిగిన 19వ మహిళల జాతీయ హాకీ ఛాంపియన్ షిప్ కడపటి పోటీలో మైసూరు జట్టు మద్రాసు జట్టును 4-1 స్కోరుతో ఓడించి ఛాంపియన్ షిప్ బిరుదాన్ని నిలబెట్టుకున్నది. ఆట విరామ సమయానికి మైసూరు రెండు గోల్స్ చేసి ఒక గోల్ ఆధిక్యంలో వుంది.

ఇన్‌సైడ్ లెఫ్టు ఎస్. ఫిట్టెరాజు ద్వారా రెండు గోల్స్, సెంటర్ ఫార్వర్డు నిర్మల మంధన్న, కోత్ర ప్రత్యేక రన్‌ల ద్వారా ఒక్కొక్క గోల్ చొప్పున మైసూరుకు లభించాయి —

ఉస్మానియా పైకలకత్తా గెలుపు

అంతర్విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్

కురుక్షేత్ర, నవంబరు 10

ఇక్కడ విశ్వవిద్యాలయ మైదానంలో జరిగిన 24వ అఖిల భారత అంతర్విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలో కలకత్తా జట్టు ఉస్మానియా జట్టుపై గెలుపొందింది. స్కోరు: 1-0. అంతర్విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్‌ను పాధించి అసుతోష్ ముఖర్జీ ట్రాఫిని పొందడం కలకత్తా విశ్వవిద్యాలయానికి ఇది పదవ పర్యాయం. ఇప్పటికి పన్నెండు సార్లు ఈ జట్టు ఫైనల్స్‌కు చేరుకోవడం జరిగింది.

శ్రీకృష్ణ గోల్డు కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటు

గ్రాస్‌హోపర్స్ ఫైనల్స్ చేరిక

పాట్నా, నవంబరు 10

ఇక్కడ గత సాయంత్రం జరిగిన శ్రీకృష్ణ గోల్డుకప్ ఫుట్‌బాల్ టోర్నమెంటు సెమీఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాదుకు చెందిన గ్రాస్‌హోపర్స్ జట్టు దిల్లీపూర్‌కు చెందిన తూర్పు రైల్వే రీజనల్ స్పోర్ట్స్ జట్టుపై ఒక్క గోల్ తేడాతో విజయానికి చేరుకున్నది.

గ్రాస్‌హోపర్స్‌కు విజయాన్ని చేకూర్చిన గోల్ ఆట ఉత్తరార్థంలో పాటి సైడ్ లెఫ్టు పోస్టీ ద్వారా లభించింది.

....×

ఆసియన్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్

మహబూబ్ అలీ సెమీఫైనల్స్ ప్రవేశం

లాహోర్, నవంబరు 10

ఆసియన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల సందర్భంగా గత పాయం క్రం ఇర్పట జరిగిన జాలుర సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్ పోటీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఛాంపియన్ అయిన మహబూబ్ అలీ విజయం సాధించి సెమీ ఫైనల్‌కు చేరుకున్నారు. ఆయన సింహళం ఆటగాడు ఎస్. మనం పెరిని 15-6, 15-8 స్కోరుతో ఓడించాడు.

....—

'ఏ' డివిజను క్రికెట్ లీగ్ పోటీలు

హైదరాబాదు, నవంబరు 10

ఇక్కడ జరిగిన 'ఏ' డివిజను క్రికెట్ లీగ్ పోటీ ఫలితాలు ఈ విధంగా వున్నాయి.

ఫతేమైదాన్‌లో ఎతిరాజ్ క్రికెట్ క్లబ్ జట్టుకు, వి. వి. జి జట్టుకు మధ్య జరిగిన మ్యాచ్‌లో మొదట పేర్కొన్న జట్టు గెలుపొందింది. స్కోరు: 180-86

ఎస్. వి. హెచ్., నిజాం కళాశాల జట్లకు మధ్య నిజాం కాలేజీ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో ఎస్. వి. హెచ్. జట్టు విజయం పొందింది. స్కోరు: 828-190.

ఉస్మానియా విశ్వవిద్యాలయం మైదానంలో జరిగిన ఒక మ్యాచ్‌లో స్థానిక జట్టు ఎస్. వి. హెచ్. జట్టుతో 151-158 స్కోరుపై ఓడిపోయింది.

+—

ఉస్మానియా బాస్కెట్ బాల్ జట్టు

హైదరాబాదు, నవంబరు 10

బెంగుళూరులో ఈ నెల 18 నుంచి జరుగనున్న దక్షిణమండలం అంతర్విశ్వవిద్యాలయ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనవున్న ఉస్మానియా విశ్వవిద్యాలయ జట్టుకు హైదరాబాదు సాయం కళాశాలకు చెందిన ప్రకాశ్ సారథ్యం వహిస్తాడు. ఈ జట్టులో ఇంకా ఈ క్రింద పేర్కొన్న వారు పాల్గొంటారు:- బజాజల్ హక్ (హైదరాబాదుసాయం కళాశాల) అగస్టింగ్, పి శ్రీనివాస మూర్తి (వ్యాయామ కళాశాల) భూషణం, లక్ష్మీనారాయణ బాబు (వినేకవర్ధని) వినోద్‌కుమార్, నిరంజన్ గౌరీశంకర్ (ఉస్మానియా కాంపస్), మేనేజరు: శ్రీకర కుమార్.

రెజ్లింగ్ జట్టు జబల్పూర్‌లో జరుగనున్న అంతర్విశ్వవిద్యాలయ ఛాంపియన్ షిప్ పోటీలో పాల్గొనే ఉస్మానియా జట్టుకు (సైఫాబాదు సైన్సు కళాశాల విద్యార్థి ధన్నులాల్ యాదవ వాయకత్వం వహిస్తాడు ఈ జట్టులో ఇంకా ఈ క్రింద తెలిపిన వారు వుంటారు:- అరవింద నాయక్ (ఉస్మానియా కాంపస్) సయ్యద్ యూసుఫ్ అలీ, మొహిసిన్ అలీ, (హైదరాబాదు సాయం కళాశాల), బి. వేదప్రకాష్ (నిజాం కళాశాల) షర్ఫుద్దీన్ (అన్వరుల్ ఉలూమ్) హుసేన్ (సైఫాబాదు) స్టాండ్‌బైస్: గౌసుద్దీన్ (అన్వరుల్ ఉలూమ్) బాబు (నిజాం కళాశాల), మేనేజరు, కోచ్: గా సైన్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టరు శ్రీ మహమ్మద్ గౌసుద్దీన్ వ్యవహరిస్తారు.

....+

నగరంలో జాతీయ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు

హైదరాబాదు, నవంబరు 10

ఇక్కడ ఫతేమైదాన్‌లో డిసెంబరు 28 నుంచి జనవరి 1 వరకు 15వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు జరుగుతాయి.

ఇరువది లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తికి ఉద్యమం

కేంద్ర ఆహార మంత్రి సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, నవం 10

పార్లమెంటులోని అన్ని పక్షాల నాయకుల సమావేశంలో కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి సుబ్రహ్మణ్యం అత్యయిక ఆహారోత్పత్తి పథకములోని ప్రధానాంశాల వివరించారు. రాలిమరియు వేసవి పంటలకింద దాదాపు ముప్పదిలక్షల ఎకరాలకు అదనముగా నీటిసౌకర్యాన్ని కల్పించి రెండు మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు పండించబడుతాయని ఈ ఉత్పత్తి ఉద్యమానికి అవసరమైన ఎరువులు మేలిరకం విత్తనాలు క్రిమిసంహారకాల సరఫరాకు ఏర్పాట్లు చేయబడినవి నీటి సరఫరాకై పంపుసెట్లు అమర్చబడుతాయని కొత్త బావులు తవ్వబడుతాయని తెలిపారు వీరు. ఈ సమావేశానికి అబ్దుల్ గనీ ఖాన్ గోవిందన్ నాయర్ తిరిల్ చౌధరి ఎస్. ఎస్. త్రివేది మహ్మద్ ఇస్మాయిల్ కృష్ణ పట్నాయక్ పి. పి. మోర్జా మొదలగువారు హాజరయినారు.

గత పర్యాయం పురుషుల విభాగంలో ఛాంపియన్ షిప్‌ను హైదరాబాదు జట్టు సాధించడం జరిగింది. ....

సంగారెడ్డిలో స్టేడియం నిర్మాణం

హైదరాబాద్, నవం 10

మెదక్ జిల్లా సంగారెడ్డిలో ఒక స్టేడియం నిర్మించే నిమిత్తం అఖిలభారత స్పోర్ట్స్ కౌన్సిలు రు.25000ల ఆర్థిక సహాయక గ్రాంటును సిఫార్సుచేసింది.

స్పోర్ట్స్ కౌన్సిలువారు ఇటీవల ఇక్కడ రెండురోజులపాటు సమావేశమైన సందర్భంలో రాష్ట్ర స్పోర్ట్స్ కౌన్సిలు ప్రతినిధి శ్రీ శివకుమార్ లాల్ తో రాష్ట్రంలో క్రీడలభివృద్ధికై చేపట్టిన కార్యక్రమాలను గురించి చర్చించారు.

ప్రకటన

దిగువ తెలిపిన పేరుకు చివర "లిమిటెడ్" అని గాని "ప్రయివేటు లిమిటెడ్" అని గాని పదాలను చేర్చకుండ సభ్యుల బాధ్యతలను పరిమితం చేస్తు కంపెనీగా రిజిష్టరు చేయవలసి నదిగా కోరుతూ 1962 ఆంధ్రప్రదేశ్ నాన్ ట్రేడింగ్ కంపెనీచట్టం మరియు 1956 కంపెనీల చట్టంలోని 26వ సెక్షన్‌ను పురస్కరించుకొని ప్రభుత్వానికి దరఖాస్తు పంపబడినదని ఇందు మూలముగా ప్రకటించడమైనది:

పాంచ్యన్య ఖాది అండ్ విలేజి ఇండస్ట్రీస్ ఎసోసియేషన్ పెద్ద చెలుకూరు గ్రామము, అల్లీపురం పోస్టు, నెల్లూరు తాలూకా, జిల్లా.

ఈ కంపెనీ ప్రధానలక్ష్యం ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమలను పెంపొందించడమే.

కంపెనీల చిట్టు నియమావళి ప్రతిని పై తెలుపబడిన చిరునామాలోనూ దొరకనున్నది.

ఏ వ్యక్తి కయినాగాని, కంపెనీలకైనా గాని, కార్పొరేషన్ కయినాగాని పై విధముగా దరఖాస్తు పంపుకొన్న సమయంలో ఏ విధమైన ఆక్షేపణలున్న వాటిని ఈ ప్రకటన తెలుపబడిన తేదీనుంచి 30 రోజుల లోగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలశాఖ డిప్యూటీ సెక్రటరికి, ఆంధ్రప్రదేశ్ నాన్ ట్రేడింగ్ కంపెనీల రిజిస్ట్రారు వారికి వ్రాతపూర్వకముగా తెలియచేయవలయును.

(సం) పెసిడెంటు

మనుబోలు వెంకట సుబ్బారెడ్డి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు

రామగుండం థర్మల్ స్కీమ్

రామగుండం

టెండర్ నోటీస్ నెం: 3/RTS/65-66

సూపరింటెండింగ్ ఇంజనీర్/ఆర్.టి.ఎస్./ రామగుండం, కరీంనగర్ జిల్లా (అం. ప్ర.) వారిచే అగ్రిమెంటు అమోదించిన తేదీనుండి 6 మాసములలోగా నకు సిమెంటు రవాణాకై 1-12-65 సా॥ 3 గం. వరకు దిగువ సూచించిన పేర్లు కోరబడుతున్నవి. టెండర్లు సూపరింటెండింగ్ ఆర్. టి. ఎస్. రామగుండంకు అడ్రసుచేస్తూ కవరుపైన "రోడ్ ద్వారా సిమెంట్ నిర్వహణ. రవాణాకు టెండర్" అని వ్రాయవలెను.

దిగువ సూచించిన ఫ్యాక్టరీల నుండి లారీలద్వారా రోడ్ ద్వారా సిమెంటు నిర్వహణ, రవాణాచేయవలెను.

వరుస సంఖ్య	డెలివరీచేయుటకు తీసుకోనే ప్రదేశం నుండి సిమెంటు ఫ్యాక్టరీ	రోడ్ ద్వారా అంచనా మైలేజ్
1.	ఎ. సి. సి. సిమెంట్ ఫ్యాక్టరీ విజయవాడ	245 మైళ్ళు
2.	కృష్ణా సిమెంట్ వర్క్స్	250 మైళ్ళు
3.	మంచిర్యాల సిమెంటు వర్క్స్	90 మైళ్ళు

టెండర్ ఫారం కాపీలు ఫీస్ అకౌంటెంట్: సెంట్రల్ ఆఫీస్, ఆర్. టి. ఎస్. సర్కిల్ రామగుండం నుండి పై పరి పేర్కొనుము సరైన పోస్టల్ అడ్రసుయిస్తూ దరఖాస్తుపైన నగదు లేక మణియార్డరు ద్వారా రు. 2/- (వాపసు యివ్వబడనివి) చెల్లించి పొందవచ్చును.

మణియార్డరు తీసుకొనే ఆఖరుతేది 24-11-65 దరఖాస్తుదార్లకు టెండర్ ఫారములు మామూలు పోస్టుద్వారా పంపబడును మరియు పోస్టులో పంపునపుడు అయ్యేవస్తు మునకు బోర్డు పరిపూర్ణమైన బాధ్యత వహించదు. టెండర్ ఫారం మార్చుటకు వీలులేదు. టెండర్లు హాజరయ్యే టెండర్ దార్ల సమక్షంలో 1-12-65 సా॥ 4-0 గం॥ తెరువబడును. టెండర్ ఫారములు 14-11-65 నుండి అమ్మకమునకు లభించును.

సం. మహమ్మద్ మొహినిసుద్దీన్ హాశాని

సూపరింటెండింగ్ ఇంజనీర్/ ఆర్. టి. ఎస్.

రామగుండం- (అం. ప్ర.)

నగరంలో ప్రముఖప్రదర్శనంగా పేరెన్నికగన్నది

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

గోషామహల్ - హైద్రాబాద్

ప్రతిరోజు: 6-15, 9-30, శని, ఆదివారములలో సా॥ 3-0 గం॥ మ్యాట్నీ

మామూలు కార్యక్రమములతో ఇప్పుడు ప్రత్యేకాంశములు ప్రవేశపెట్టబడుచున్నవి.

రేట్లు: బాక్స్ (సింగిల్) రు. 3/- 1 తరగతి: రు. 2/- 2 తరగతి: రు. 1-25. గ్యాలరీ: 0-70 పైసలు

ప్రత్యేక గమనిక:- విద్యార్థులకు, స్కూల్ అధికారులకు ప్రకటన

మా సర్కస్ కూపన్లు చూపించేయెడల (సర్కస్ మేనేజిమెంటుకు దరఖాస్తు పంపేయెడల స్కూల్ అధికార్లకు సర్క్యులు చేయబడును) కత్తిసాము ప్రదర్శనలు, శారీరక విస్తరణాంశములతో గల మా ప్రదర్శన చూచుటకై అనుమతిపొంది విద్యార్థులకు గ్రేట్ ఓరియంటల్ సర్కస్‌లో తగ్గింపురేట్ల సౌకర్యం ప్రవేశపెట్టబడినది.)

తగ్గింపు రేట్లు:- గ్యాలరీ: 0-40 పైసలు. 2 తరగతి: 0-80 పైసలు. 1 తరగతి: రు. 1/- బాక్స్ సింగల్: 1-50

ఈ తగ్గింపు కూపన్లు: ఆదివారం సా॥ 6-15 ప్రదర్శనకు తప్ప మిగతా అన్నిరోజులలో అన్ని ఆటలకు లభించును.

మేనేజర్: (A. A.)

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ పట్టంతానుపిళ్ళే గ్రేట్ ఓరియంటల్ సర్కస్‌లో కళాకారుల ప్రదర్శనల అభినందించుచు మాట్లాడుచున్న చిత్రం (వారి పక్కన) శ్రీ కె. కె. అచ్యుతన్ రెడ్ క్రాస్‌కై రు. 1000 చెక్కును సమర్పించుచున్నారు. చిత్రంలో శ్రీమతి థానుపిళ్ళే కూడా గలరు.